# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 17, అక్టోబర్ 2024 16 పేజీలు




## సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ



16లో..



2 లో..

# మేడారంపై ఇంత నిర్లక్ష్యమా..!

గద్దెల పరిసరాలు పరిశీలించి మంత్రి సురేఖ ఆగ్రహం

మినీ మేడారం సమీపిస్తున్నా అధికారుల్లో నిర్లక్ష్యం

రూ.కోట్లతో నిర్మించిన హరిత హోటల్‌కు పగుళ్లు... ఈవోకు చివాట్లు

కూలిన అడవులపై నివేధిక సమర్పించాలని డిఎఫ్‌వోకు ఆదేశం

సమ్మక్క, సారలమ్మలకు కొండా దంపతులు మొక్కులు

తాడ్వాయి, అక్టోబర్ 16,ప్రభాతవార్త: కోట్లాది మంది భక్తులు సందర్శించే మేడారంపై అధికారులకు ఇంత నిర్లక్ష్యమా అని మంత్రి ప్రశ్నించారు. దేవాదయశాఖ , అటవీశాఖ మంత్రి కొండా సురేఖ మేడారాన్ని మొదటి సారిగా సందర్శించారు. ఎండోమెంట్ అధికారులు, పూజారులు, ఇతర అధికారులు కొండా దంపతులకు ఘన స్వాగతం పలికారు. డోలు వాయిద్యాలతో గద్దెలకు చేరుకున్నారు. సమ్మక్క, సారలమ్మ, పగిడెద్ద రాజు, గోవింద రాజులను దర్శించుకొని దేవతలకు పట్టు వస్త్రం సమర్పించారు. అనంతరం గద్దెల బయటకు చేరుకొని పరిసరాలను పరిశీలించారు. గద్దెల వెనుకవైపున చెట్ల కింద చాలా మంది భక్తులు ఉన్నారు. ఈ క్రమంలోనే ప్రతి రోజు వేల సంఖ్యలో వస్తున్నారు. ఎండలోనే ఉండటం, వారు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారని మంత్రి సురేఖ అసంతృప్తి వ్యక్తం చేశారు.




2 లో..

# పె(గ)ద్దల చెరలో సహకారం

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాతవార్త :**

**గడచిన పదేళ్ల కాలంలో కొందరు పెట్టుబడి, పెత్తందారి వ్యవస్థ పె(గ)ద్దలు ములుగు జిల్లాలో సన్నకారు,చిన్నకారు రైతుల పాలిట గుదిబండలా తయారయ్యారు.ప్రభుత్వాలు మారినా, పార్టీలు మారినా పెత్తందారి పెట్టుబడి వ్యవస్థ మూలపురుషుల లక్ష్యం పేద రైతు పొట్ట కొట్టడమే...**

బడా బాబులకు కొమ్ముకాస్తున్న పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలపై పట్టింపేది...?

ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకా... ఎరువుల షాపుల విక్రయదారుల జేబులు నింపడానికా..?

కత్తిగూడెం, అక్కినేపల్లి మల్లారం,వెంకటాపురం (నుగూరు) పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలపై కలెక్టర్ విచారణ చేపట్టాలి.

ఆదివాసి నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కొర్స.నరసింహమూర్తి

# రెస్టారెంట్లలో కల్తీ ఆహార పదార్థాలను విక్రయించవద్దు...



2 లో..

కాలం చెల్లిన ఆహార పదార్థాలను వాడొద్దు...

జిల్లా ఆహార భద్రత అధికారి రోహిత్ రెడ్డి

సితార ఫ్యామిలీ రెస్టారెంట్ ఆకస్మిక తనిఖీ..

భూపాలపల్లి రూరల్, ప్రభాతవార్త :

హోటల్లు, రెస్టారెంట్లలో కల్తీ ఆహార పదార్థాలను ప్రజలకు విక్రమించవద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆహార భద్రత అధికారి రోహిత్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సితార ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెస్టారెంట్‌లోని ఆహార పదార్థాలను క్షుణ్ణంగా పరిశీలించి, రెస్టారెంట్‌ల వినియోగిస్తున్న ఆహార పదార్థాల వివరాలను నమోదు చేసుకున్నారు.




2 లో..

# నూతన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

వరంగల్ బ్యూరో : ప్రభాతవార్త:

అమలులోకి వచ్చిన నూతన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో రెవెన్యూ, పోలీస్, విద్య, విద్యుత్, రవాణా, ఎక్సైజ్, పౌర సరఫరాలు, మైనింగ్, యాంటీ నార్కొటిక్స్, వైద్య ఆరోగ్య, తదితర శాఖల ఉన్నతాధికారులతో భారతీయ నూతన న్యాయ చట్టాలు, ఎన్‌ఫోర్స్‌మెంట్, రోడ్డు భద్రతా అంశాలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ అవుతున్న రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. సమస్యలపై దృష్టి సారించేందుకు మండల, జిల్లా స్థాయిలో అధికారులు సమన్వయ సమావేశాలను నిర్వహించాలన్నారు.

# పె(గ)ద్దల చెరలో సహకారం...

మొదటిపేజీ తరువాయి

అని ఆదివాసి నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కొర్స.నరసింహమూర్తి అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి ప్రతి సంవత్సరం ప్రతి పంటకు కనీసం మద్దతు ధర ప్రకటిస్తుంది. ఈ మద్దతు ధర ప్రకటన కాగితాలకే తప్ప క్షేత్రస్థాయిలో ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న రైతులకు పూర్తిస్థాయి మద్దతు ధర దక్కటం లేదని ఈ వాస్తవాన్ని జిల్లా అధికార యంత్రాంగం గుర్తించాలని అన్నారు. వరి,పత్తి సాగు చేస్తున్న ఏజెన్సీ ప్రాంతంలో ఏ రైతును కదిలించిన మద్దతు దక్కటం లేదనేది క్షేత్రస్థాయిలో వినబడుతోందని ఆవేదన చెందారు. ఇంకా వరి పండించే రైతుకు అయితే స్థానికంగా ప్రతి గ్రామానికి కూడా పిఎసిఎస్, ఐకెపి, జిసిసి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేస్తున్నారని, స్థానిక సొసైటీ డైరెక్టర్లు,దాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జిల సహకారంతో కొందరు ఔత్సాహిక రైతులు ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తామే సొంతంగా పండించిన ధాన్యాన్ని ఆ కొనుగోలు కేంద్రాలకు విక్రయించి లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఇది నాణెనికి ఒకవైపు మాత్రమే అని కొందరు సొసైటీ డైరెక్టర్లు, పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు సెంటర్ల ఇన్చార్జులు తమ స్వలాభం కోసం రైతు శ్రేయస్సుని పక్కకు నెట్టి పక్కకు స్థానికంగా ఉన్న ఎరువులు,పురుగు మందులు, విత్తనాల విక్రయదారుల వ్యాపారస్తులతో కుమ్మక్కైనట్టు ప్రజలు ఆరోపిస్తున్నారని తెలిపారు. స్థానిక పెట్టుబడిదారుల కుటుంబ సభ్యుల పేర్లతో సైతం ధాన్యం కొనుగోలు సెంటర్లలో ధాన్యం అమ్మకాలు జరిపి ప్రభుత్వ మద్దతు ధర లబ్ధి పొంది, సన్నా చిన్న కారు రైతులకు అతి తక్కువ ధరకు లెక్క కట్టి వారి ఆర్థిక మెరుగుపడకుండా దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 500 రూపాయలు సన్న వడ్లకు బోనస్ ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ దిశగా ప్రయత్నాలు చేస్తోంది. ఇదే అదనగా 500 రూపాయల బోనస్ పై బ్రోకర్ల కన్ను పడిందని ప్రజలు అంటున్నారని అన్నారు.

గత కొంతకాలంగా మంగపేట మండలంలోని కత్తి గూడెం, అనేపల్లి మల్లారం, వెంకటాపురం (నూగురు), వాజేడు మండలాలలో ధాన్యం కొనుగోలులో స్థానిక వ్యాపారులు సిండికేట్ గా మారి రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేసి పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధరకు అమ్ముకొని గడచిన కొన్ని సంవత్సరాలుగా కోట్ల రూపాయలు రైతుల సొమ్ము దోచుకున్నారనే ఆరోపణలు వినబడుతున్నాయని అన్నారు.

### కత్తిగూడెం పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంను ఎరువులు,పురుగు మందుల విక్రయదారులకు రాసిచ్చారా...?

క్షేత్రస్థాయిలో ఆరోపణలు వినబడుతున్న కత్తి గూడెం పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో గడచిన ఐదు సంవత్సరాలుగా పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని స్థానికంగా పెద్ద దుమారం లేస్తుంది. రాజుపేట, జానంపేట, మల్లూరు కి చెందిన కొంతమంది పురుగుమందుల వ్యాపారస్తులతో కత్తిగూడెం సొసైటీ డైరెక్టర్, కత్తిగూడెం సొసైటీ ఇన్చార్జ్ కుమ్మక్కై స్థానిక రైతుల దగ్గర నుండి ధాన్యం కొనుగోలు చేయకుండా బడా బాబులకు కొమ్ము కాసిందని వినబడుతున్న ప్రజల ఆరోపణలపై కలెక్టర్ బహిరంగ విచారణ చేపట్టాలని స్థానిక రైతులకు కోరుతున్నారు. కత్తిగూడెం పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయాలకు సంబంధించి సేకరించిన కొంత సమాచారం ప్రకారం పెద్ద ఎత్తున స్థానిక రైతులకు అన్యాయం జరిగిందని తెలుస్తోంది. ఎరువులు, పురుగుమందుల షాపుకు లైసెన్స్,రేషన్ డీలర్ లైసెన్స్ పొందిన వారు సైతం కొద్ది సంవత్సరాలుగా లక్షలలో ధాన్యం విక్రయాలు జరిపినట్లు తెలుస్తుందని అన్నారు. ఈ అక్రమాలపై జిల్లా సహకార సంఘం అధికారి, జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి అవకతవకలకు పాల్పడిన పిఎసిఎస్ డైరెక్టర్, సెంటర్ ఇన్చార్జిలపై చర్యలు తీసుకోవాలని ఆదివాసి నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు నరసింహమూర్తి డిమాండ్ చేశారు.



ఆదివాసి నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కొర్స.నరసింహమూర్తి

## మేడారంపై ఇంత నిర్లక్ష్యమా..!



మొదటిపేజీ తరువాయి

గద్దెల పరిసరాలు భక్తులకు అనుగుణంగా ఉండాలని ఈవోను ఆదేశించారు. అనంతరం హరితహోటల్‌ను సందర్శించారు. హరిత హోటల్ ఆవరణం పగుళ్లు తేలాయి. గత ఏడాది రూ. 4 కోట్ల రూపాయలతో కాంగ్రెస్ ప్రభుత్వం పనులు చేపట్టింది. నాణ్యత లేని పనులు చేశారు. ఈవోను పిలిచి చివాట్లు పెట్టారు. సమాధానం ఇవ్వకుండా నీళ్ల నమిలారు. అనంతరం భద్రాచలం వెళ్లేందుకు ఆర్చి గేట్ వద్దకు చేరుకున్నారు. డీఎఫ్‌వో రాహుల్ జాదవ్‌ను పిలిచి కూలిన చెట్లు, వాటి పరిస్థితి, ఫోటోలు, నివేధికలు ఎప్పటి కప్పుడు పంపించాలని ఆదేశించారు. ఏ మేరకు అడవులపై లెక్కింపు జరిగిందో తెలపాలన్నారు. జరిగింది ప్రకృతి వైపరిత్యమని, ఇక నుండైనా అందరూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీంధర్, పూజారుల ప్రెసిడెంట్ జగ్గారావు, పూజార్లు మునేందర్, కృష్ణ, అరుణ్ కుమార్, సారయ్య తదితర అధికారులున్నారు.

## రెస్టారెంట్లలో కల్తీ ఆహార పదార్థాలను విక్రయించవద్దు...

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆహార భద్రత అధికారి రోహిత్ రెడ్డి మాట్లాడుతూ..ఇటీవల వచ్చిన ఫిర్యాదు మేరకు రెస్టారెంట్‌ను తనిఖీ చేవానని, దీనిలో భాగంగా ఫిర్యాదు మేరకు రెస్టారెంట్లో సూప్‌లో వాడాల్సిన కాజ్, పల్లీలు, కొబ్బరిల పర్సంటేజ్‌ని చూశానని, పల్లీలలో కొంచెం తక్కువ పర్సంటేజీ ఉందని అనమానం మేరకు శాంపిల్స్ తీసుకొని హైదరాబాద్‌లోని నాచారంలో గల ల్యాబ్‌కు పంపించామన్నారు. రెస్టారెంట్ నిర్వాహకులు ప్రధానంగా లైసెన్సులను నోటీస్ బోర్డ్‌పై పెట్టాలని, గడువు దాటిన ఆహార పదార్థాలను అస్సలు వినియోగించవద్దన్నారు. అదేవిధంగా శానిటేషన్ ప్రతిరోజు నిర్వహించాలని, ఈగలు బొద్దింకలు చీమలు రెస్టారెంట్లలోకి రాకుండా పేస్ట్ కంట్రోల్ వాడాలన్నారు. రెస్టారెంట్లలో పనిచేస్తున్న సిబ్బంది తప్పనిసరిగా చేతులకు గ్లౌజులు, తలకు తల టోపీలు ధరించాలన్నారు. సిబ్బంది ఆరోగ్య పరిస్థితులను రెస్టారెంట్ నిర్వాహకులు ఎప్పటికప్పుడు గమనించాలని, అనారోగ్యంగా ఉన్న సిబ్బందిని రెస్టారెంట్లలో విధులకు రాకుండా చూడాలన్నారు. అదేవిధంగా నాచారం ల్యాబ్‌కు పంపిన శాంపిల్స్ వివరాలు రావడానికి సుమారుగా 10 నుండి 14 రోజులు పడుతుందని, శాంపిల్స్‌లలో ఏవైనా తేడా వచ్చినట్లయితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆహార భద్రతా కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలు లేని రైతులకు రుణమాఫి చేయాలి

### మంత్రి తుమ్మలకు వినతి

**బయ్యారం, అక్టోబర్16, ప్రభాతవార్త:** సహకార సంఘాలలో పట్టాలు లేని రైతులందరికి రుణమాఫి వర్తింపజేయాలని బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు వారి క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ఏజెన్సీ ప్రాంతంలో మాన్యూవల్ పహానిలతో రుణాలు పొందిన గిరిజన, గిరిజనేతర రైతులకు పట్టాలు లేక రెన్యూవల్ చేసుకునే అవకాశం లేకుండా పోయిందని అన్నారు. వెంటనే అట్టి రైతులకు రుణమాఫి చేసి వారిని ఆదుకోవాలని కోరగా స్పందించిన మంత్రి సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామి ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ సురేందర్ రావు, కామేపల్లి సొసైటి చైర్మన్ వీరభద్రం, హన్మంతరావు, రఘురామ్, సైదుబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లకు నిరుపేదలను ఎంపిక చేయాలి

### గ్రామాల్లో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందించాలి

### ఫ్యామిలి డిజిటల్‌కార్డు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** ప్రజా ప్రభుత్వంలో మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్ల అర్హులకు నిరుపేదలను మాత్రమే ఎంపిక చేయాలని ఒక అనర్హుడిని ఎంపిక చేసిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కూసుమంచిలోని తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి ఖమ్మం రూరల్ మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న సమస్యలను ఆయా గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు మంత్రి దృష్టికి తీసుకొని రాగా, మంత్రి అధికారులతో వెంటనే పనులు పూర్తి అయ్యేలా సూచనలు ఇస్తూ సంబంధిత పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు పూర్తవుతున్న నేపథ్యంలో నెలాఖరు నాటికి గ్రామాల వారీగా మంజూరు చేయాల్సిన ఇండ్ల జాబితా వస్తుందని మొదటి దశలో నిరుపేదలను పార్టీలకతీతంగా ఎంపిక చేయాలని సూచించారు. అనర్హులకు ఎవరికైనా ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిస్తే ఆ ఇంటిని రద్దు చేయడంతో పాటు సంబంధిత అధికారులను సస్పెండ్ చేస్తామని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్‌ప్రాజెక్టు పూర్తయిందని నాలుగు ఐదు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇచ్చేందుకు మార్గదర్శకాలు విడుదల చేస్తామని, ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారా రేషన్, పెన్షన్, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ మొదలగు అన్ని సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందవచ్చన్నారు. జనవరి ఒకటి నుంచి రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం సన్నబియ్యం సరఫరా చేస్తుందని మంత్రి తెలిపారు. రైతు రుణమాఫీ పెండింగ్ ఉన్న 13వేలకోట్లు విడుదల చేయడం జరుగుతుందని, ఏ రైతుకు కూడా రుణమాఫీ ఎగ్గొట్టాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని మంత్రి తెలిపారు. రైతు రుణమాఫీకి సంబంధించి షెడ్యూల్ విడుదల చేస్తామని, ఆ షెడ్యూల్ ప్రకారం 2లక్షల పైగా రుణాలు ఉన్న వారు పైనున్న రుణాలు చెల్లిస్తే 2లక్షల వరకు ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందిస్తామని అన్నారు. బయటి ప్రాంతాల నుంచి సన్నవడ్లు మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా చూసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి వారం మండలంలోని గ్రామాలను ఎంపిడిఓ, తహశీల్దార్‌లు తప్పనిసరిగా పరిశీలించాలని ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి సూచించారు. ఖమ్మం రూరల్ మండలంలో ప్రజల అవసరాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటుకు స్థలం గుర్తించాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా చేసే అవకాశం ఉన్న చోట నీరు సరఫరా చేయాలని లేని పక్షంలో స్థానికంగా ఉన్న వనరులను సమకూర్చుకొని యుద్ధ ప్రాతిపదికన నీరు సరఫరా చేసే విధంగా పనులు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని, తర్వాత డ్రైయిన్ల నిర్మాణం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల పర్యటన సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వం నుంచి దశల వారీగా మంజూరు జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. దూరదృష్టితో అన్ని వర్గాల వారికి ఉపయోగపడే విధంగా స్మశాన వాటికలు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో మంజూరు చేసిన పనులు త్వరగా గ్రౌండ్ చేయాలని, గ్రామ అవసరాలను పరిశీలించి మరోసారి చేయడం జరుగుతుందని అభివృద్ధి పనులు పూర్తయితే వాటికి బిల్లును సైతం త్వరగా అందేలా చూస్తానని మంత్రి తెలిపారు. ముత్తగూడెం విద్యార్థుల సౌకర్యార్థం ఆర్‌టిసి బస్ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పల్లెగూడెం నుండి ఎంవి పాలెంకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పడిపోయిన విద్యుత్ పోల్‌లను వెంటనే తొలగించాలని వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ గణేష్, పిఆర్ ఇఇ వెంకట్‌రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, తహశీల్దార్ సురేష్, వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిధుల వాడకంపై విచారణ చేపట్టిన ఎంపివో

*నర్సంపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త*



మండలంలోని ముత్తోజిపేట గ్రామపంచాయతీలో రూ.3లక్షలు నిధులు దుర్వినియోగం జరిగాయని వచ్చిన ఆరోపణల దృష్ట్యా స్థానిక ఎంపివో రాంమోహన్ బుదవారం విచారణ జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ సంబందించిన నిధులు రూపాయలు మూడు లక్షలు సర్పంచ్, ఉపసర్పంచ్‌లు సొంతానికి వాడుకున్నారనే ఆరోపణల దృష్ట్యా విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో ఉపసర్పంచ్ బుచ్చయ్య స్మశాన వాటిక నిర్మాణానికి గ్రామ పంచాయతీ నిధులు రూ.3లక్షలు వాడుకొని రూ.లక్ష50వేలు తిరిగి జమ చేశాడని రూపాయలు 50000 ఈజీఎస్ ఖాతాలో ఉన్నాయని మిగతా రూపాయలు లక్ష త్వరలో గ్రామపంచాయతీకి జమ చేస్తానని ఒప్పుకున్నట్లు తెలిపాడన్నారు. ఈ విచారణలో గ్రామ కార్యదర్శితో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మేము గ్రామస్తులము కాదా

### -పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

*ఖానాపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త*



రోడ్డుకు ఇరుపక్కల చెత్తాచెదారం మొలసి పాములు, పురుగులు వస్తాయని భయంతో పంచాయతీ కార్యదర్శిని రోడ్డు పక్కల ఉన్న చెత్తాచెదారాన్ని గ్రామ పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించాలని మండల కేంద్రానికి చెందిన చుందూరి శ్రీనివాస్ బుదవారం పంచాయతీ కార్యదర్శి దగ్గరకు వెళ్లి విషయం చెప్పగా ఎవరి రోడ్లు వారే శుభ్రం చేసుకోవాలనే కేవలం ఒక ఐదు ఆరు బజార్లు మాత్రమే గ్రామపంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయిస్తామని పంచాయతి కార్యదర్శి తెలిపినట్లు శ్రీనివాస్ తెలిపారు. దీంతో చేసేది ఏమి లేక రోడ్డుకు ఇరుపక్కన వాళ్లు రోడ్లును శుభ్రం చేసుకున్నారు. మేము గ్రామస్తులము కాదా అని మేము ఇంటి పన్నులు చెల్లించడం లేదా అని గ్రామపంచాయతీ సిబ్బందితో మా రోడ్లెందుకు శుభ్రం చేయించరు అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై వివరణ కోసం పంచాయతీ కార్యదర్శి సుప్రజను సంప్రదించగా చరవాణికి స్పందించలేదు.

## పీడీఎస్ బియ్యంను పట్టుకున్న పోలీసులు

*నెక్కొండ, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

పీడీఎస్ బియ్యన్ని పట్టుకున్న సంఘటన మండలంలోని అప్పలరావుపేట గ్రామంలో బుదవారం చోటు చేసుకుంది. నెక్కొండ ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ టాస్క్ ఫోర్సు పోలీసులు సంయుక్తంగా నమ్మదిన సమాచారం మేరకు అక్రమంగా పీడీఎస్ బియ్యం రవాణా జరుగుతున్నదనే సమాచారం మేరకు అప్పలరావుపేట గ్రామంలోని గోనె ఆనందం రైస్‌మిల్లు దగ్గరకు వెళ్లగా అదే సమయంలో సదరు గోనె ఆనందం అనునతని వద్దకి రామన్నకుంటకు చెందిన కొంత మంది వ్యక్తులు వచ్చి పీడీఎస్ బియ్యం వారి టీవీఎస్ ఎక్సెల్ మోటర్ సైకిల్‌లపై తీసుకువచ్చి అమ్ముతుండగా వారిని పట్టుకొని వారి వద్ద నుండి 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం, 8 టీవీఎస్ ఎక్సెల్ మోటర్ సైకిల్‌లను స్వాధీన పరుచుకొని గోనె ఆనందం, గుగులోతు రవి, బానోతు నెహ్రూ, బానోతు విజయ్, బానోతు తిరుపతి, బానోతు సురేష్, గుగులోతు గణేష్, గుగులోతు శ్రీను, గుగులోతు వెంకన్న, రామన్నకుంటతండా, నెక్కొండ మండలం అనువారిపై కేసు నమోదు చేసి స్వాధీనపరుచుకున్న పీడీఎస్ బియ్యం విలువ అందాజా 52000 ఉంటుందని తెలిపారు.



## ఎస్ఐ జ్ఞాపకార్థం టిషర్ట్స్ పంపిణి

*నల్లబెల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త*



ఖమ్మం జిల్లా అశ్వరావుపేటలో ఎస్ఐగా విధులు కొనసాగిస్తూ ఆత్మహత్య చేసుకున్న శ్రీరాముల శ్రీనివాస్ జ్ఞాపకార్థంగా చెన్నారావుపేట మండలం డప్పు కళాకారులకు డప్పులు, టీషర్ట్స్ పంపిణి ఎస్ఐ స్వగ్రామం మండలంలోని నారక్కపేట గ్రామంలో నిర్వహించారు. శ్రీరాముల రామస్వామి, రాములు ఆధ్వర్యంలో ఈ పంపిణి కార్యక్రమం చేపట్టారు. అనంతరం డప్పు కళాకారులు శ్రీనివాస్ మృతిపట్ల శ్రద్ధాంజలి ఘటించడంతో పాటు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో టీమ్ సభ్యులు, అధ్యక్షులు మేకల రాజు, ఉపాధ్యక్షులు మేకల కృష్ణ, కార్యదర్శి వీర్రాజు, ఆధ్వర్యంలో డప్పులు, టీషర్ట్స్ కార్యక్రమం చేపట్టారు. హరీష్ కోర్నెల్, శ్రీకాంత్, దయాకర్, సతీష్, మమేష్, రాజేష్‌తో పాటు కవి, గాయకుడు బరిగెల రవీందర్ అన్న శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరు నమోదు చేసుకోవాలి

*దుగ్గొండి, అక్టోబర్ 16, ప్రభాతవార్త*



వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రతి ఉపాధ్యాయుడు ఓటును నమోదు చేసుకోవాలని దుగ్గొండి పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు ఎంఏ అజీజ్, ప్రధానకార్యదర్శి పోలోజు బిక్షపతి అన్నారు. మండలంలోని బుదవారం దుగ్గొండి, లక్ష్మిపురం, నాచినపల్లి, తొగర్రాయితో పాటు పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు సభ్యత్వ నమోదు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 6 తేదిలోపు మూడు సంవత్సరాల ఉన్నత పాఠశాలల్లో బోధన చేసిన ఉపాధ్యాయులు ఓటరు నమోదు కార్యక్రమంలో ఓటును నమోదు చేసుకోవాలన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యా, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తున్న పిఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిళి శ్రీపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేటివ్ అధ్యక్షులు రఘు, సుశీల, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవి, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కే. అహ్మద్, ఉపాధ్యాయులు ఎలగొండ రామస్వామి, జ్యోతిలక్ష్మి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలతో మోసపోయిన రైతు గుండుపోటుతో మృతి

*పర్వతగిరి, అక్టోబర్ 16, ప్రభాతవార్త*



పర్వతగిరి మండలంలోని చౌటపల్లి గ్రామంలో గుర్రం నర్సయ్య(62) అనే రైతు గుండెపోటుతో మృతిచెందాడు వివరాల్లోకి వెళితే సూపర్ సీడ్ హర్యాన రాష్ట్రానికి చెందిన సీడ్ కంపెనీ వాళ్లు వీరికి సీడ్ ప్యాకెట్లు ఇంచ్చింది. ధరణి ఫర్టిలైజర్ పర్వతగిరి మోసం చేశారు. అని పెట్టిన పెట్టుబడికి దిగుబడి రాక కౌలుకిచ్చిన వ్యవసాయ భూమి, డబ్బులు రావటం లేదని, తెచ్చిన అప్పుకు డబ్బులు కట్టలేక మనోవేదనకు గురై తెల్లవారు జామున సుమారు 4 గంటల సమయంలో గుండుపోటుతో రైతు మృతిచంఎదారు. కుటుంబం పెద్దదిక్కును కోల్పోయిన బాధతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులు సూపర్ సీడ్ హర్యానా కంపెనీ వాళ్లు ఆదుకోవాలని, ప్రభుత్వాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.

# నేరాలు-దారుణాలు

## వరంగల్ పోలీస్ కమీషనరేట్ ఆదేశాలు

### మండల కేంద్రంలో ఫ్లెక్సీలను తొలగించిన సిబ్బంది

*నల్లబెల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త*



ఇటీవల సద్దుల బతుకమ్మ, దసరా పర్వదినాల్లో భాగంగా ఆయా పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవడంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకుల ఫ్లెక్సీల గొడవతో పంచాయతీ తారా స్థాయికి చేరడంతో పోలీసుల జోక్యంతో సర్దుమనిగింది. ఈ ఘర్షణ వాతావరణాన్ని తెలుసుకున్న వరంగల్ పోలీస్ కమీషనరేట్ అంబర్‌కిషోర్‌ఝా ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని వివిధ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవడంతో వాటిని స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణ సూచన మేరకు పంచాయతీ సిబ్బంది అటు అధికార పార్టీ, ఇటు విపక్ష పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలను తొలగించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, ప్రత్యేకాధికారి తహసీల్దార్ మాట్లాడుతూ ఇక నుండి మండల కేంద్రంలో ఎలాంటి ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకోవాలన్న గ్రామ పంచాయతీ అనుమతితో పాటు పోలీసుల అనుమతులు తీసుకోవాలని అలా అనుమతులు తీసుకున్న అనంతరం ఫెక్సీలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. గ్రామాలలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలే తప్పా ఘర్షణ వాతావరణాన్ని అలజడి సృష్టించే వాతావరణం చేస్తే పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకోక తప్పదని గ్రామీణ సీఐ సాయిరమణ,స్థానిక ఎస్ఐ ప్రశాంత్‌బాబు పేర్కొన్నారు. మొత్తంగా గ్రామ పంచాయతీ సిబ్బంది ఫ్లెక్సీలను తొలగించడంతో మండల కేంద్రంలో ప్రశాంత వాతావరణం కొనసాగింది.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఆల్‌పెన్షనర్స్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావును బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం పెన్షనర్స్ కార్యాలయానికి స్థలం కేటాయించాలని కోరుతూ వినతిపత్రంను అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ .. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి తప్పనిసరిగా స్థలాన్ని కేటాయిస్తానని, భవన నిర్మాణానికి కూడా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చల్లగుళ్ళ నాగేశ్వరరావు, కే.ఎస్.ఎల్.వీ.ప్రసాద్, డీ.కృష్ణమూర్తి, సుబ్బయ్య చౌదరి, రాజబాబు, శివప్రసాద్, ఐలయ్య, రాజు తదితరులు ఉండగా కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాస్‌రెడ్డి, కొండిశెట్టి కృష్ణ మూర్తి, వెంకట్‌రెడ్డి, ఎం.డీ.నవాబ్, రత్నం రమాకాంత్ పాల్గొన్నారు.


**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**E-TENDER NOTICE FOR CUSTOM PROCESSING**

E-Tenders are invited **"FROM REPUTED AND EXPERIENCED CUSTOM PROCESSORS FOR PROCESSING, PACKING & STORAGE OF VARIOUS SEEDS PRODUCED DURING THE KHARIF-24 ON RATE CONTRACT BASIS.** The tender documents may be downloaded from NSC website www.indiaseeds.com or https://indiaseeds.enivida.com. The last date for submission of Bids is **06.11.2024 at 03.00 P.M. and will be opened on same day at/after 03.30 P.M.** The detailed terms and conditions can be seen from tender documents.

Any changes will be placed only on NSC web-site www.indiaseeds.com.

No. Engg 2(01)/G. Nut/Kh-24/NSC:
HYD/24-25
DATED: 16.10.2024

(A BRITTO)
REGIONAL MANAGER

## తలసేమియా వ్యాధి గ్రస్తుడికి ఆర్థిక సహాయం

**-దాతృత్వం చాటుకున్న వసుధ ఫౌండేషన్,**

**భద్రాద్రి దేవస్థానం ఈవో రమాదేవి**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



అనేక సంవత్సరాలుగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న తనుష్ అనే బాలుడికి బుధవారం వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరావు రూ.10వేలను భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్.రమాదేవి చేతులమీదుగా తనుష్ తల్లిదండ్రులకు అందజేశారు. బాలుడికి ఆరోగ్య పరిస్థితిని చూసి చలించిన ఈవో రమాదేవి కూడా తన వంతు సహాయంగా మరో రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యాధిగ్రస్తుడి తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమై ధన్యవాదాలు తెలియజేశారు. తల్లిదండ్రులను ఈవో రమాదేవి ఓదార్చి ధైర్యం చెప్పారు.

## చర్ల మండలంలో డిగ్రీ కాలేజీను ఏర్పాటు చేయాలి

*చర్ల, ప్రభాతవార్త :*




చర్ల మండలం కేంద్రంలో బీఎస్ రామయ్య భవనంలో బుధవారం సీపీయం పార్టీ మండల కమిటీ సమావేశం కామ్రేడ్ పామర్ బాలాజీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ .. చర్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి విద్యార్థులపై చదువుల కొరకు సుదూర ప్రాంతాలకు వెళ్ళాల్సి వస్తుందని, కాబట్టి చర్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడం వలన చర్ల మండల విద్యార్థిని, విద్యార్థులకు అనుకూలంగా ఉంటుందని, అదేవిధంగా మండలానికి ఇరు పక్కల ఉన్నటువంటి విద్యార్థిని, విద్యార్థులు కూడా వచ్చి చదువుకునే అవకాశం ఉంటుందని అన్నారు. అదేవిధంగా చర్ల అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉంటుందని, కావున డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీయం జిల్లా కమిటీ సభ్యులు కొలగాని బ్రహ్మాచారి, సీపీయం పార్టీ మండల కార్యదర్శి అచ్చ రామారావు, మండల కమిటీ సభ్యులు బందెల చంటి, మండల కమిటీ సభ్యురాలు, పొడుపుగంటి సమ్మక్క, తాటి నాగమణి పాల్గొన్నారు.

## చర్ల టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఏడీఈగా ప్రభాకర్‌రావు

*చర్ల, ప్రభాతవార్త :*

విద్యుత్ శాఖలో జనరల్ ట్రాన్స్‌ఫర్‌లో భాగంగా చర్ల అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌గా పీ.ప్రభాకర్‌రావు బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటి వరకు ఏడీగా పనిచేసిన టీ.వేణు, ఐటిడిఏ భద్రాచలం ఏపీవో(పవర్)గా టీ.వేణు పదోన్నతిపై వెళ్ళడంతో పీ.ప్రభాకర్‌రావు ఏడీఈగా బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ సిబ్బంది ప్రభాకర్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఏఈ మోహన్‌రెడ్డి, ఎస్ఎల్‌వెకేటీఎస్ మూర్తి, సిబ్బంది పీ.వెంకటేశ్వర్లు, టీ.విజయ్‌కుమార్, విక్రమ్, సందీప్, కారం శ్రీను, గంగాధర్, సాంబ, రాజ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.



## నివాళులర్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండలం బుడ్డగూడెం ఒకే గ్రామానికి చెందిన సోడె సారయ్య, సోడె నరేష్ మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం బుధవారం వారి నివాసానికి వెళ్ళి వారి పార్థివ దేహాలకు పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను ఓదారి ధైర్యం చెప్పి రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎమ్మెల్యే వెంట బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమూద్‌ఖాన్, సోంపల్లి మాజీ సర్పంచ్ వీరాంజనేయులు, బంజర మాజీ ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి, సోంపల్లి మాజీ ఉపసర్పంచ్ సంతోష్, బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ నాయకులు కణితి కృష్ణ, కాటం వెంకటరామిరెడ్డి, ఎక్కటి వెంకటేష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లోకి నూతన ఉపాధ్యాయులు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలో 20 మంది ఉపాధ్యాయులు బుధవారం విధుల్లోకి నూతనంగా చేరారు. డీఎస్సీ 2024 ద్వారా ఎంపికైన 20 ఎస్‌జీటీలకు దుమ్ముగూడెం మండలం పరిషత్ ప్రాథమిక పాఠశాలలకు కేటాయించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం విద్యావనరుల కేంద్రం వద్ద దుమ్ముగూడెం తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంఈవో సున్నం సమ్మయ్య చేతులమీదుగా ఉపాధ్యాయులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా విధుల్లో చేరుతున్న ఉపాధ్యాయులను ఉద్దేశించి దుమ్ముగూడెం తహసిల్దార్ మాట్లాడుతూ ... నూతన ఉపాధ్యాయులందరూ క్రమశిక్షణతో కాల నిర్ణయ పట్టికను పాటించి విద్యార్థులకు మంచి విద్యాబోధనతో వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్‌వో ఎ.వీ.రామారావు, ఏ.జే.ప్రభాకర్, వివిధ ఉపాధ్యాయ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సదస్సు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు శిక్షణ కార్యక్రమం భద్రాచలం పట్టణంలోని శ్రీనన్నపనేని మోహన్ జడ్పీహెచ్ఎస్ కొర్రాజులగుట్ట పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి టీ.రమ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ .. అర్హత కలిగిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు నవంబర్ 6వ తేదీ లోపు ఓటర్ నమోదు ఫారం -19లో ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యాశాఖాధికారి టీ. రమ మాట్లాడుతూ .. అర్హత కలిగిన ఉపాధ్యాయులు వారి సర్వీసు సర్టిఫికేట్ కూడా ఫారమ్‌తో జతపరచాలని సూచించారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఆర్.వెంకటేశ్వర్లు, డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యావనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.




**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## రాష్ట్ర స్థాయిలో సిల్వర్ మెడలు సాధించిన రామిల్ల అనయ

*కాటారం, అక్టోబర్ 16, ప్రభాతవార్త*



ఈ నెల 15, 16 తారీకు రోజుల్లో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఎస్ఎఫ్ఏ స్పోర్ట్స్ ఫర్ ఆల్ చాంపియన్ షిప్‌ల భాగంగా ఆర్చరీ విభాగంలో యు-10 కాంపౌండ్ విభాగంలో రామిళ్ల అనయ తండ్రి రాజశేఖర్ రాష్ట్ర స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కోచ్ డి.శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. కరీంనగర్ పోలీసు కమిషనరేటు నుండి అభినందనలు తెలియజేసినట్లు వారు ప్రకటించారు.

## గోపాలపురంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

*చిట్యాల, అక్టోబర్ 16, ప్రభాతవార్త*




మండలంలోని గోపాలపురం గ్రామంలో అపోలో ఎన్ఎస్ఆర్ సౌజన్యంతో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచన మేరకు గ్రామంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించి, వైద్య పరీక్షల అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు క్యాంప్ ఇన్‌చార్జి సుమన్ రావు తెలపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్, ఎస్సీ సెల్ కన్వీనర్ నీకు రవీందర్, నాయకులు నీలా మహేందర్, నీకు స్వామి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీత నవీన్ రావుని సన్మానించిన కాటారం కాంగ్రెస్ నాయకులు

*కాటారం, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

రేగుల గూడెం మాజీ సర్పంచ్ నవీన్ రావు స్వగృహంలో వారు అవార్డు తీసుకున్న సందర్భంగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేశారు. అనంతరం స్వీట్స్ తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మట్లాడుతూ..నవీన్ రావు సేవ రత్న ఇంటర్నేషనల్ అవార్డు తీసుకోవడం మన అందరికి గర్వకారణం అని అన్నారు. అలాగే యువత కూడా నవీన్ రావుని ఆదర్శంగా తీసుకొని రాజకీయాలలోకి రావాలన్నారు. అలాగే భవిష్యత్తులో నవీన్ రావు గారు మరిన్ని అవార్డులు తీసుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ కుమ్మరి అశోక్, బోయిని రాజయ్య యాదవ్, మొగిలి రాజకుమార్ యాదవ్, కొండగొర్ల రాంనారాయణ, ఆత్మకూరి కుమార్ యాదవ్, సంపత్ బిరెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లను సిద్ధం చేయాలి

**-హనుమకొండ జిల్లా**

**అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి**



ప్రభాతవార్త- సుబేదారి: హనుమకొండ జిల్లాలో ధాన్యం కొనుగోలుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఏ.వెంకటరెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద దొడ్డు, సన్న రకం ధాన్యానికి సంబంధించిన కనీస మద్దతు ధర తెలిపే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. దొడ్డ సన్న రకం ధాన్యం కొనుగోలుకు వేరే వేరు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం రూ.500లను బోనస్ ప్రకటించిందని వాటి కొనుగోలులో జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. సన్నరకం ధాన్యాన్ని గుర్తించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డిజిటల్ మైక్రోకాలిపర్స్, ప్యాడి క్లీనర్స్, డ్రయ్యర్స్‌ను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన సన్నరకం ధాన్యం బస్తాలకు ఎరుపు రంగు దారంతో కుట్లు వేయాలన్నారు. దొడ్డ రకం ధాన్యం సంచులకు ఆకుపచ్చ రంగు దారంతో కుట్లు వేయాలన్నారు. సన్నరకం ధాన్యం నింపే కొత్త సంచులను తిరగేసి ధాన్యం నింపిన అనంతరం వాటికి సంబంధించిన వివరాలను సంచులపై ఎస్ గుర్తుతో పాటు సెంటర్ నెంబర్ స్టెన్సిల్తో మార్క్ చేయాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి వ్యవసాయ అధికారులు అందించిన టోకెన్ ఆధారంగానే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలును చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఉమారాణి, మేనేజర్ మహేందర్, జిల్లా సహకార అధికారి నీరజ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ జేడీ రవీందర్‌సింగ్, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ, ఇతర అధికారులతో పాటు ప్యాక్స్ కార్యదర్శులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు పాల్గొన్నారు.




## నిర్లక్ష్యంగా రోడ్డుపై అడ్డంగా ఉన్న పెద్ద మొట్టు

**-నెలలు గడిచిన తొలగించని వైనం**

**-చోద్యం చూస్తున్న మున్సిపాలిటీ సిబ్బంది**


ప్రభాతవార్త-సుబేదారి:



హనుమకొండ సుబేదారిలోని ఎక్సైజ్ కాలనీ మెయిన్ రోడ్డుకు సమీపంలో గత రెండు నెలల క్రింద వర్షాల కారణంగా చెట్టు విరిగిపడింది.అప్పటినుండి జాప్యం జరుగుతూనే ఉంది.ఈ మార్గంలో సుబేదారి పోలీస్‌స్టేషన్ కలెక్టర్ ఆఫీస్ ఉండటం వల్ల రద్దీ ఎక్కువగా ఉండి వాహనదారులు ఇబ్బందులు గురవుతున్నారు. రాత్రివేళలో చెట్టు యొక్క మెట్టు రహదారికి సమీపంగా ఉండటం వల్ల వాహనదారులు పాదాచారులు, వాకర్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ యొక్క సమస్యను వెంటనే పరిష్కరించవలసిందిగా కాలనీవాసులు అధికారులకు మున్సిపాలిటీ సిబ్బందికి విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ గెస్ట్ లెక్చరర్లను ఆదుకోవాలి

**-డివైఎఫ్ఐ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ దొగ్గేల తిరుపతి**



ప్రభాతవార్త- సుబేదారి: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 425 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న 1654 మంది గెస్ట్ లెక్చరర్‌లను ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని కోరుతూ డివైఎఫ్ఐ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ దొగ్గెల తిరుపతి హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరి బుర్ర వెంకటేశంకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జూనియర్ కళాశాలలో భళోపేతమే లక్ష్యంగా రెగ్యూలర్, కాంట్రాక్టు అధ్యాపకులతో సమానంగా పనిచేస్తు, నిరుపేద విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ, చాలీచాలని జీతాలతో బ్రుతకులు ఎలా తీస్తున్న గెస్ట్ అధ్యాపకులకు, రెగ్యూలర్ జేఎల్ రిక్రూట్మెంట్‌తో సంబంధం లేకుండా, ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. అలాగే గత నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వీరి జీతాలను విడుదల చేసి, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలిపిన విధంగా వీరికి రూ. 42 వేతనం చెల్లించడంతో పాటు, వీరిని గెస్ట్ సిస్టం నుండి ఎంటీఎస్‌గా మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాకు న్యాయం కావాలి

**భీమదేవరపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** మాజీ ప్రధాని పివి స్వగ్రామ వంగర పోలీస్ స్టేషన్ ఎదుట మాకు న్యాయం కావాలి అని నిరసన బాధితులు చేపట్టారు. వివరాల్లోకి వెళ్లగా 2018 మే 9న భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లి గ్రామానికి చెందిన ఆషాడపు దశరథం దంపతులకు పెద్ద కుమారుడైన ఆషాడపు రాజేష్ స్నేహితుడైన మండల హరీష్ పెళ్లి వేడుకలో అకస్మాత్తుగా మృతి చెందడంతో మృతికి తన 9 మంది స్నేహితులే కారణం అంటూ గత ఆరు సంవత్సరాలుగా నిరసన వ్యక్తం చేసిన న్యాయం జరగలేదు. అంటూ ఆషాడపు దంతపలు వంగర పోలీస్ స్టేషన్ ఎదుట ఫ్లెక్సీ పెట్టి నిరసన సెగ చేపట్టారు. ఆషాడపు దశరథం మాట్లాడుతూ నా కుమారుడు మృతికి న్యాయం జరగాలని గత ఆరు సంవత్సరాలు పోరాడుతున్నాని ఆవేదన వ్యక్తం చేశారు.



## తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చాలి

**-ప్రొఫెసర్ వెంకటనారాయణ**

ప్రభాతవార్త- సుబేదారి:



ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ కమ్యూనిటీ హాల్ వరంగల్ జరిగిన సమావేశంలో గత ప్రభుత్వంలో ఉద్యమకారులను గుర్తించకుండా నియంత పాలనను నడిపించి తెలంగాణ వ్యతిరేకంగా పనిచేసిన వారిని అందలం ఎక్కించి స్వరాష్ట్రం కోసం నిరంతరం పనిచేసి ఆర్థికంగా శారీరకంగా చితికి పోయిన ఉద్యమకారులు, కళాకారులు స్వరాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని కలలు గన్న విద్యార్థులను గుర్తించకుండా తెలంగాణ వ్యతిరేక శక్తులతో కుటుంబ పాలనగా మర్చి మిగులు బడ్జెట్‌గా వున్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి భూములు దోపిడిని రాష్ట్ర కాజానను ప్రాజెక్టుల పేరు మీద విచ్చలవిడిగా ఖర్చు చేసిన నియంతను సబ్బండ వర్గాలు చావకింద నీరులాగా నియంత్ర పాలనకు బుద్ది చెప్పారని ఉద్యమకారులు అభిప్రాయపడ్డారు. ఈ ఆంక్షల వేదిక సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ గోధుముల కుమారస్వామి అధ్యక్షత వహించగా ప్రొఫెసర్ వెంకటనారాయణ మలిదశ ఉద్యమ స్వప్నికుడు సోమరామ్మూర్తి, చింతం ప్రవీణ్, మీర్జా హైమద్‌బేగ్, నవరత్న ఆనంద్, అంకూవళి, అయితం నాగేష్, సోమిడి శ్రీనివాస్, గౌడ్, ఆర్టీసీ నాయకులు వీరన్న, కేడల ప్రసాద్, దేవేందర్‌రెడ్డి, పోన బోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## యువజన సంఘాల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

ప్రభాతవార్త- సుబేదారి: నెహ్రూ యువ కేంద్రం వరంగల్(ఉమ్మడి జిల్లాలు) యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో యువజన సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడానికి యువజన సంఘాల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఒక ప్రకటనలో తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర, యువజన సంఘాల సమన్వయంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టే కార్యక్రమాలకు యువజన సంఘంలోని సభ్యులు వయసు 18 సంవత్సరాల నుండి 29 సంవత్సరాలలోపు ఉండాలని తెలంగాణరాష్ట్ర ప్రభుత్వంచే రిజిస్ట్రేషన్ చేసుకున్న లేదా చేసుకోకపోయినా కూడా ఆసక్తిగల యువజన సంఘాల నాయకులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను, యువజన సంఘ ప్రతులను తీసుకొచ్చి వచ్చిన హన్మకొండలోని న్యూబస్టాండ్ సమీపంలో గల నెహ్రూ యువ కేంద్రం కార్యాలయంలో ఈ నెల అనగా అక్టోబర్ 19వ తేదిలోపు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో చేపట్టబోయే యువజన సంక్షేమ కార్యక్రమాలలో యువజన సంఘాలను భాగస్వామ్యం చేయడమే లక్ష్యమని చెప్పారు.

# ప్రతి ఇంటినుండి ఆహార వృధాను అరికట్టాలి

**-సిరంగి సునీల్‌కుమార్**

**56వ డివిజన్ కార్పొరేటర్**

ప్రభాతవార్త- సుబేదారి: సమాజంలో అనునిత్యం మనమంతా ఫంక్షన్స్‌లో, హోటల్స్‌లో హాస్టళ్లలో జరిగే వృదాను అరికట్టాలంటే ముందుగానే మన ఇళ్లలోనే ఆహార వృదాను అరికట్టడం ప్రారంభించాలని 56వ డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్ అన్నారు. బుధవారం ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా డివిజన్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్



అసోసియేషన్, ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సునీల్‌కుమార్ మాట్లాడుతూ అనునిత్యం విపరీతమైన ఆహార వృదాను మనం గమనిస్తున్నాము. ఒకవైపు ఆకలికి అలమటించే కదు పేదలుంటే మరోవైపు ఆహారాన్ని వృదా చేయడం శోచనీయమని అన్నారు. మరోవైపు యువత విద్యార్థులు ఫాస్ట్ ఫుడ్ కల్చర్‌కు అలవాటుపడడం అనారోగ్య పరిస్థితులను చేజేతులా కొని తెచ్చుకుంటున్నారని అన్నారు. అనంతరం ఆహార వృద్దాను అరికట్టాలి, అన్నం పరబ్రహ్మ స్వరూపం వంటి నినాదాలతో క్లిగిన్ స్టిక్కర్లను సభ్యులు అందరు కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మలహాల్‌రావు, కొండబత్తిని రాజేందర్, గుంటి సాంబయ్య, కన్నూరి ఉపేంద్రచారి, మార్క రవీందర్, గోకారపు రాజేందర్, రాజశేఖర్, పిట్టల సాంబయ్య, రాజమౌళి, శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలు ఏజెన్సీ చట్టాలకు విరుద్ధం

-పీసా గ్రామసభ ద్వారాగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగాలి

-ఏజెన్సీ చట్టాలను దిక్కరిస్తే చూస్తూ ఊరుకునేది లేదు

-జిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి డిమాండ్

**ములుగు జిల్లా క్రైం (వెంకటాపురం) ప్రభాతవార్త :**5వ షెడ్యూల్డ్ భూభాగంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో పీసా గ్రామసభ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక జరగాలని గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి డిమాండ్ చేశారు. బుధవారం నాడు సోషల్ మీడియా వేదికగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పూనెం సాయి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ సరైన పద్ధతి కాదని, రాజ్యాంగం పొందుపరచిన ఆర్టికల్ (342) ప్రకారం 1/70 చట్టాన్ని అనుసరించి ఏజెన్సీ ప్రాంతంలో పూర్తి హక్కులు పిసా గ్రామ సభలకే ఉంటుందని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కీలకపాత్ర పిసా గ్రామ సభలకే ఉంటుందని ఆయన వాపోయారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలనూ యధావిధిగా పాటిస్తూ ఏమాత్రం ఏజెన్సీ ప్రాంత చట్టాలు పట్టించుకోకుండా



ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా పనిచేయడం సరైన పద్ధతి కాదని ఆయన మండిపడ్డారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఏజెన్సీ ప్రాతంలో ఈ జీవోలో కలిగిన మార్పులు పిసా చట్టానికి అనుగుణంగా మార్చాలని పూనెం సాయి డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్లు ఆదివాసి నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్ల పేరుతో పూర్తిగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పంపిణీ చేసిందని, ఏ ఒక్క ఆదివాసి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. అదే తప్పు ఈ రాష్ట్ర ప్రభుత్వం చెయ్యకుండా పీసా గ్రామ సభ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని సోషల్ మీడియా వేదికగా ఆయన డిమాండ్ చేశారు.

# శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని స్వాగతించిన జిల్లా పీఆర్టీయుటీఎస్

అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు

వేం యాకూబ్ రెడ్డి, కోకిల శ్రీరంగం, సత్యనారాయణ

**ములుగు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** పీఆర్టీయుటిఎస్ అధికార టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నల్లగొండ, వరంగల్, ఖమ్మం నియోజకవర్గంకు సంబంధించిన టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పీఆర్టీయుటీఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పింగిలి శ్రీపాల్ రెడ్డి అభ్యర్థిత్వంను ములుగు జిల్లా అధ్యక్షులు వేం యాకుబ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగంలు స్వాగతించారు. ములుగు జిల్లా పీఆర్టీయుటీఎస్ పక్షాన ఏటూరునాగారం మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఉన్నత విద్యా సంస్థలు, డిగ్రీ కాలేజీలు, జూనియర్ కాలేజీలు, రెసిడెన్షియల్ పాఠశాలలు గిరిజన విద్యా సంస్థలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, పాలిటెక్నిక్‌లు, ఐటిఐలు, అన్ని ఉన్నత విద్యా సంస్థల్లో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయ ఉద్యగ సోదరీమణులందరూ కూడా ఓటరు నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ వారికి దరఖాస్తు ఫారం నెం. 19 అందించడం జరిగింది. అందుకు గాను చివరి తేదీ నవంబర్ 6వ తేదీన



ఉన్నందున నమోదు ప్రక్రియ ను వేగవంతం చేసుకోవాలని కోరడం జరిగింది. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఓటరు గా నమోదు చేసుకోవాలని, టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లోపల తప్పకుండా మన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోగలుగుతామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పింగిలి శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యదిక మెజార్టీతో గెలిపించాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కోడి వెంకటేశ్వర్లు, సీనియర్ ఉపాధ్యాయులు సోలం సత్యం, జిల్లా అధికార ప్రతినిధి ధర్మారావు, వెంకటేశ్వర్లు, డి. సూర్యనారాయణ, కొక్కొండ రవి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా కొమరవెల్లి రమేష్

*ములుగు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడుగా వెంకటాపూర్ మండలం లోని నల్లగుంట గ్రామానికి చెందిన కొమురవెల్లి రమేష్ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా అనంతుల కృష్ణమూర్తి, కోశాది .కారి గా పాలడుగు చంద్రశేఖర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు ములుగు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సిద్ధం శెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యం లో 2024, 2026 గాను ఏకగ్రీవంగా కొమురవెల్లి రమేష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి వంగేటి అశోక్ కుమార్, ఎలక్షన్ కన్వీనర్ సిరుప అనిల్



కుమార్, అధ్యక్షులు సిద్ధం శెట్టి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి మండల అధ్యక్షులు శ్రీరాం రమేష్, ములుగు జిల్లా వివిధ మండలాల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి రమేష్ మాట్లాడుతూ ములుగు జిల్లాలోని ఆర్యవైశ్య మహాసభ సభ్యులు, ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఏ సమయంలోనైనా ఆర్యవైశ్యులు సమస్యను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# నూతన ఉపాధ్యాయులకు ఆర్డర్స్ అందజేసిన ఎంఈఓ

ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలి

పేద విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడాలి

మండల విద్యాశాఖ అధికారి తాళ్లపల్లి ప్రభాకర్

**వెంకటాపూర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలంలోని వివిధ పాఠశాలల్లో నియామకం కాబడి జాయినింగ్ ఆర్డర్ తీసుకోవడానికి మండల విద్యా వనరుల కేంద్రం వెంకటాపూర్ కు విచ్చేసిన నూతన ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖాధికారి తాళ్లపల్లి ప్రభాకర్ బుధవారం ఉత్వర్వులు అందజేశారు. డీఎస్సీ 2024 ద్వారా నియామకం కాబడిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఆకుల భారతి ప్రాథమిక పాఠశాల తిమ్మాపూర్, పోలోజు ప్రశాంత్ ప్రాథమిక పాఠశాల పాలంపేట, తిమ్మాపురం సోనాలిక ప్రాథమిక పాఠశాల లక్ష్మీదేవిపేట, పంచాల రాకేష్, మరియు వెళుమ రెడ్డి ప్రవీణ్ ప్రాథమికోన్నత పాఠశాల నారాయణ పూర్‌కు నియామకం కాగా, ఎంఈఓ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు మండల అధ్యక్షులు అడిచర్ల రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల కిశోర్ బాబు, సీనియర్ కార్యకర్త వేల్పుగొండ రవీందర్, ఎంఐసి కో ఆర్డినేటర్ సోమిడి కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.




# ములుగు వార్త

## అట్రాసిటీ కేసుల పరిషారానికి ప్రత్యేక చొరవ : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ములుగు జిల్లా క్రైమ్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**



ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత శాఖ అధికారులు ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో అట్రాసిటీ కేసుల పెండింగ్ పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ అంశాలపై చర్చించి కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో భాగంగా జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి లక్ష్మణ్ నాయక్, గత సమావేశంలో చర్చించి తీసుకున్న చర్యల గురించి వివరిస్తూ 36 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. వెంకటాపూర్, మంగపేట మండలాల్లోని లాండ్ కేసులను ఎంక్వైరీ చేయాలని తహసీల్దార్‌లను ఆదేశించి నారు.ఎస్సీ, ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ నూతన సభ్యుల ను నియమించారు. 1. జున్నురవి, 2. చింత కృష్ణ, 3. బాణోత్ రాము నాయక్, 4. మురుకుట్ల నరేందర్, 5. సునర్కని రాంబాబు. ఈ సమావేశం ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించాలని డియస్‌సిడిఓను కలెక్టర్ ఆదేశించినారు. క్షేత్ర స్థాయిలో అట్రాసిటి అంశాలతో ముడిపడి ఉన్న సంఘటనల గురించి ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో అందిస్తున్న మెనూ ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలను పరిగణలోకి తీసుకొని సమస్యలు పరిష్కార దిశగా కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. డిఎస్పీడిసి ఆర్‌బీ రాములు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకున్నప్పుడు పోలీస్ శాఖ తరుపున బాధితులకు తప్పనిసరిగా పూర్తి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ఓ అప్పయ్య, డిపిఓ సురేష్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, తహసీల్దార్లు ఎంపి డిఓలు విజిలెన్సు మానిటరింగ్ కమిటి సభ్యులు జున్ను రవి, సునర్కాని రాంబాబు, ముర్కుట్ల నరేంద్ర, చింతా కృష్ణ, బాణోత్ రాము నాయక్,పాల్గొన్నారు.

## 20 వ తేదీన జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

ట్రస్టు ఫౌండర్ భూక్య జంపన్న నాయక్

**ములుగు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**



ములుగు జిల్లా కేంద్రంలో జంపన్న చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్ శంకర కంటి హాస్పిటల్ సహకారంతో మెగా కంటి వైద్య శిభిరం ఏర్పాటు చేస్తున్నట్లు చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ భూక్య జంపన్న నాయక్ తెలిపారు. జంపన్న నాయక్ విలేకరులతో మాట్లాడుతూ ఎటువంటి ఫండింగ్ లేకున్నా కూడా పేద ప్రజలకు సహాయం చేయాలని ఉద్దేశంతో ట్రస్ట్ ఏర్పాటు చేసి జిల్లాలోని మహిళలకు వృద్దులకు ఉచితంగా కంటి ఆపరేషన్‌లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గత నెలలో 300 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అందులో 70 మందికి హైదరాబాద్‌లో దగ్గరుండి శంకర కంటి హాస్పిటల్ లో కంటి ఆపరేషన్లు చేయించడం జరిగింది.

# ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టకు కుల సంఘాల నాయకులు మద్దతివ్వాలి



**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని వైజంక్షన్ నందు ప్రతిష్టించనున్న ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టకు మండలంలోని అన్ని కుల సంఘాల నాయకులు మద్దతు ప్రకటించాలని మాల మహానాడు మాజీ అధ్యక్షులు మాదరి రాంబాబు, ఎంఆర్‌పిఎస్ అ ధ్యక్షులు లక్ష్మణ్, నేతకాని కుల సంఘం యూత్ అధ్యక్షుడు కుమ్మరి చంద్రబాబు, గౌడ సంఘం నాయకుడు గడ్డం భిక్షపతి, మైనార్టీ సంఘం నాయకులు బాషాలు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండల కేంద్రం లోని వైజంక్షన్ నందు గత మూడు సంవత్సరాల క్రితమే మండల ప్రజల అభిప్రాయం మేరకు అందరికీ ఆశీస్సులు ఇచ్చే ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టాపన కొరకు భారీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని కాకులమర్రి లక్ష్మణ్‌బాబు తీసుకున్నారని, అందులో భాగంగానే ఈనెల 13న ఆదివారం రోజున భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో కొంత మంది రాజకీయ పెద్దల మన్ననలు పొందడానికి, మండలంలో కలసి మెలసి సోదరభావంతో జీవిస్తున్న కులాల మధ్య చిచ్చు పెడుతూ ఏటూర్‌నాగారం మండల అభివృద్ధి కోసం నిత్యం పాటు పడుతున్న కాకులమర్రి లక్ష్మణ్‌బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఈ సందర్భంగా వారు మండి పడ్డారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేయనున్న హనుమాన్ విగ్రహ ప్రతిష్టకు అన్ని కుల సంఘాలవారు, ప్రజలు మద్దతు తెలిపాలని వారు కోరారు. హనుమాన్ విగ్రహ ప్రతిష్ట స్థలంలో అంబేద్కర్ విగ్రహం పెట్టడానికి వారు ప్రయత్నిస్తున్నారని, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు ఎలాంటి ఆటంకాలు లేకుండా మరొక స్థలంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు అందరి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్య క్రమంలో జాడి భోజారావు, కాళ్ల రామకృష్ణ, దేపాక శ్రీరాములు, వావిలాల ముత్తయ్య, రాంనర్సయ్య, వెంపెల్లి రాజు, బోడ శంకర్, పెంచికల లక్ష్మీనారాయణ, కిషోర్, సారయ్య, సాగర్, రాంబాబు పాల్గొన్నారు.

# విధుల్లోకి చేరిన నూతన ఉపాధ్యాయులు

### అంకిత భావంతో పనిచేసి విద్యాభివృద్ధికి పాటుపడాలి

### ఎంఈవో మల్లయ్య

**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** డిఎస్సీ 2024లో నియమితులైన 12 మంది నూతన ఉపాధ్యాయులు బుధవారం స్థానిక విద్యా వనరుల కేంద్రంలో జరిగిన సమావేశంలో నూతన ఉపాధ్యాయులకు ఎంఈవో కొయ్యల మల్లయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా వి ధుల్లోకి చేరిన ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేసి విద్యాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. నూతనంగా విధుల్లోకి చేరిన వారిలో ఏడుగురు ఎస్‌జిటిలు, ముగ్గురు స్కూల్ అసిస్టెంట్లు, ఇద్దరు స్పెషల్ ఎడ్యుకేటర్స్ నియమితులై ఆయా పాఠశాలలో బుధవారం విధుల్లో చేరినట్లు ఎంఈవో మల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయలను ఆయన అభినందించారు.

**విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థి ఉపాధ్యాయుడైన వేళ :**

స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఎస్ఎస్‌సి 2013 బ్యాచ్‌లో విద్యార్థి అయిన రామదాసు వెంకటేష్‌కు ప్రస్తుత ఎంఈవో మల్లయ్య ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించిన సమయంలో అడ్మిషన్ ఇప్పించి విద్యా బుద్ధులు నేర్పించగా, తాను ఈరోజు నేతాజీనగర్ పాఠశాలకు ఎస్‌జిటిగా ఎంపికై తన చేతుల మీదుగా రాందాస్ వెంకటేష్ ఉపాధ్యాయ నియామక ప త్రం అందుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని ఎంఈవో కొయ్యల మల్లయ్య హర్షం వ్యక్తం చేశారు.





# మోడీ సంక్షేమ పథకాలకు విస్తృత ప్రచారం కల్పించాలి : మనోహర్‌రెడ్డి



**సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 16 పభాతవార్త**

కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు విస్తృత ప్రచారం కల్పించి బిజెపి సభ్యత్వ నమోదును పండుగలా చేపట్టాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. నారాయణపురంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్య క్రమంలో భాగంగా బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలు, రైతులను మోసగిస్తుందనన్నారు. బిజెపి సంక్షేమ పథకాలకు విస్తృత ప్రచారం కల్పించి ప్రతి బూత్‌లో 200కు తగ్గకుండా సభ్యులను చేర్పించాలన్నారు. బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బచ్చనగోని దేవేందర్, భాస్కర నర్సింహా, జక్కర్తి భిక్షం, సంపతి సుధాకర్‌రెడ్డి, ఉప్పాగుల గిరిబాబు, వెంకటేశం, కొడూరు బీరప్ప, వెలిజాల శ్రీను, బద్దం యాదయ్య, వీరమల్ల జంగయ్య, నర్రినర్సింహా, సుర్విలింగస్వామి, గూడూరు మంజునాథ్‌రెడ్డి తదితరులున్నారు.

# అసంపూర్తిగా మిగిలిపోయిన డ్రైనేజి కాలువను పూర్తి చేయాలని ఆర్డిఓకు వినతి

**చౌటుప్పల్, అక్టోబర్ 16 పభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని బంగారిగడ్డ రోడ్డు నుంచి తంగడపల్లి రోడ్డుకు వెళ్లే రోడ్డులో సుమారు 250 మీటర్ల దూరంలో ఉన్న డ్రైనేజి నిర్మాణం కోసం గోతులు తీసి విస్మరించారని, వెంటనే పనులు పూర్తి చేసి రాకపోకలను సుగమమం చేయాలని కోరుతూ ఎస్‌ఎఫ్ఐ మున్సిపల్ కమిటీ అధ్యక్షులు దాసరి ప్రకాష్ ఆధ్వర్యంలో ఆర్డిఓ శేఖర్‌రెడ్డికి, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డిలకు వేర్వేరుగా వినతిపత్రాలను అందజేశారు. ఈ రోడ్డులో ప్రభుత్వ ఇంటర్ కళాశాల, ప్రాథమిక పాఠశాల, ఎంఇఓ కార్యాలయం, బిఎస్ఎన్ఎల్ కార్యాలయాలు ఉన్నాయన్నారు. దీంతో ఈ రహదారి గుండా వెళ్లే ప్రతి ఒక్కరు ఇబ్బందులకు గురౌతున్నారని, వెంటనే పనులను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, బండారి విక్రమ్, అంజేందర్, సందీప్, ప్రవీణ్, సాగర్, శివమణి తదితరులున్నారు.

# పండుగ వాతావరణంలో బిజెపి సభ్యత్వ నమోదు చేపట్టాలి : గానం వర్షిత్‌రెడ్డి

**చౌటుప్పల్, అక్టోబర్ 16 పభాతవార్త**



పండుగ వాతావరణంలో బిజెపి సభ్యత్వ నమోదును చేపట్టాలని బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. బిజెపి సభ్యత్వ నమోదును బుధవారం న ా ని s 30,31,34,35,36,37,38లల్లో ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వ నమోదును చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి మరింత వేగవంతంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, దూడల భిక్షం, రామనగోని శంకర్, పోలోజు శ్రీధర్‌బాబు, గుజ్జుల సురేందర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, ఆలె చిరంజీవి, ముత్యాల భూపాల్‌రెడ్డి, ఉబ్బు భిక్షపతి, కడారి ఐలయ్య, కానుగు శేఖర్, కంచర్ల వెంకట్‌రెడ్డి, గజం ఆనంద్, ఇటికాల దామోదర్‌రెడ్డి, బత్తుల రాజశేఖర్, గోశిక నరహరి, బడుగు ధనుంజయ్య, బాతరాజు శంకర్ తదితరులున్నారు.





# ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

### గ్రామ సభ నిర్వహించిన పోలీసులు



**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** మండలంలోని కోయగూడ ఎల్లాపూర్ గ్రామంలో పోలీసులు బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్థానిక సీఐ శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్‌ల సమక్షంలో నిర్వహించిన గ్రామ సభలో గ్రామంలోని నెలకొన్న సమస్యలను పోలీసులు దృష్టికి తీసుకొచ్చారు. తమ గ్రామానికి బస్సు సౌకర్యాన్ని రామన్నగూడెం, రామ్ నగర్ గ్రామాల మీదుగా కల్పించాలని కోరారు. అలాగే గ్రామంలో విద్యుత్ స్తంభాలకు విద్యుత్ వైర్లు కిందికి వ్రేలాడుతున్నాయని, వాటిని సరిచేయించాలని, సైడ్ డ్రైన్‌లు నిర్మించాలని కోరుతూ పలు సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకొని రాగా, స్పందించిన పోలీసులు డిపో మేనేజర్‌తో మాట్లాడి వారం రోజులలో బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అదే విధంగా విద్యుత్ సమస్య పరిస్కారానికి స్థానిక ఏఇతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. పోలీసులు గ్రామ సభ నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# పొలం బాట నిర్వహించిన విద్యుత్ అధికారులు

**గోవిందరావుపేట, ప్రభాతవార్త :**



మండలంలోని చల్వాయి గ్రామంలో బుధవారం విద్యుత్ అధికారులు పొలంబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ములుగు డిఈ పులుసం నాగేశ్వరరావు ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించి రైతులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు తమ మోటార్లకు త్రీకెవిఏఆర్ రేటింగ్ గల కెపాసిటర్‌లను పెట్టుకోవాలని సూచించడం జరిగింది. దాని మూలాన మోటార్లు కాలిపోకుండా వాటికి సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ల మీద భారం పడకుండా ఉంటుందని, మరియు ఓల్టేజ్ ప్రొఫైల్ మెరుగవుతుందన్నారు. అక్కడ ఉన్న రైతులతో నాణ్యమైన, నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని , విద్యుత్ పరంగా ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే పరిష్కరించడానికి ఎల్లవేళలా విద్యుత్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, అదే విధంగా గృహజ్యోతికి సంబంధించిన వినియోగం నెలకు రెండు వందల యూనిట్ల లోపు ఉన్న వినియోగదారులకు రేషన్ కార్డు ప్రామాణికంగా తీసుకొని జీరో బిల్లులు ఇస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ దేవ్‌సింగ్, పసర లైన్ ఇన్స్‌ఫెక్టర్ రామచంద్రయ్య, వెంపాల సమ్మిరెడ్డి, గోవిందరావుపేట, లైన్‌మెన్ వేణు,పసర లైన్‌మెన్ తిరుపతిరెడ్డి, ఏఎల్ఎం తిరుపతి, రంజిత్, రాజేష్, రైతులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నూతన ధ్వజస్థంభ పున:ప్రతిష్ఠమహోత్సవం

**-ఏడుకొండలవాడ వెంకటరమణ గోవిందా..గోవిందా నామస్మరణాలతో ఆలయం మారుమ్రోగింది**

గార్ల, అక్టోబర్16 (ప్రభాతవార్త): మండల పరిధి మద్రిగూడెం గ్రామసమీపాన శ్రీపురంలో స్వయాన వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వరస్వామి వారి నూతన ధ్వజస్థంభ ప్రతిష్ఠ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. బుధవారం ఆలయ వంశపారంపర్య అర్చకులు రామాయణం గోవిందాచార్యులు, అచ్యుతాచార్యులు బృందం ఆధ్వర్యంలో వేదమంత్రోత్సరణ, సన్నాయి, మేళతాళాల నడుమ స్వామివారికి, అమ్మవారలకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, పూలు, పండ్లు, పసుపుకుంకుమలతో పాటు పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య లక్ష్మీ దంపతులు, ధ్వజస్థంభ పున:ప్రతిష్ఠ దాతలు ఎన్ఆర్ఐ పులి గోపాలరెడ్డి, పులి ప్రమీలారెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారిణి ఆర్.సమత,లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రముఖులు, భక్తులతో కలిసి విశేషహోమములు, పోడసన్యాస, తత్వన్యాస కలన్యాస ప్రాణప్రతిష్ఠ, హోమములు, మహాపూర్ణాహుతి, తదితర ప్రత్యేక పూజాకార్యక్రమంలో



పాల్గొని ధ్వజస్థంబానికి నవదాన్యాలు, నవరత్నాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్తరాభాత్రనక్షత్ర యుక్త తులాలగ్న శుభముహూర్తాన ఉ.గం.8:15లకు శ్రీపాంచరాత్ర ఆగమశాస్త్ర విధివిధానాముగా భగవద్రామానుజ సాంప్రదాయ సిద్ధంగా శ్రీవేటవెంకటేశ్వర స్వామి దేవాలయ అర్చకుల బృంధంతో కలిసి యాదాద్రి ప్రధానార్చకులు డాక్టర్ లక్ష్మీనరసింహ చార్యులు అత్యంత శక్తివంతమైన యంత్ర ప్రతిష్ఠ, అష్టబంధనం, ధ్వజస్థంభ ప్రాణప్రతిష్ఠ, మహాకుంభాభిషేకము, దిష్టికుంభము, శాంతికళ్యాణం, నైవేద్యం, మహాఅన్నదాన, మహాఋత్విక్ సన్మానము, భక్తులసహాయం, సహకారాలతో మంత్ర,యంత్ర, తంత్రాత్మకముగా త్రయాహ్నిక దీక్షతో గోవిందా.. హరిగోవిందా..ఏడుకొండలవాడ వెంకటరమణ గోవిందా గోవిందా.. భక్తుల నామస్మరణాల నడుమ ధ్వజస్థంభ పున:ప్రతిష్ఠ మహోత్సవం వేదమంత్రోత్సరణాలు, సన్నాయి మేళతాళాల నడుమ పటిష్ఠంగా నిర్వహించారు. భారిక్రేన్ సమాయంతో ధ్వజస్థంభమును పున: ప్రతిష్ఠ చేశారు. ఈకార్యక్రమంలో అర్చకులు ప్రవీణ్, వెంకటస్వామి, యాదగిరి స్వామి, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, రైల్వేమాజి ఉన్నతాధికారి, మాజి ఆలయకమిటి చైర్మన్ భూక్య కస్నా నాయక్,





కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, మాజీసర్పంచ్‌లు అజ్మీర బన్సిలాల్, గంగావత్ లక్ష్మణ్‌నాయక్ దంపతులు, మల్లం నరేందర్, జాటోత్ యూన్సిలక్ష్మీ, బాథోత్ అమర్‌చంద్, బూడిద రాణి, కాంతారావు, గిరి, మాళోత్ రాములునాయక్ మాణిక్యమ్మ, పరుచూరి కుటుంబరావు కనకమ్మ, భూక్య నాగేశ్వరావు, పుల్లఖండం రమేష్‌బాబు, పుల్లఖండం వేణుగోపాల్ కవిత, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత, పుల్లఖండం శ్రీనివాసగుప్తా, కనకశేఖరం, రాంసింగ్, కందునూరి ఉపేందర్, మహిళలు, భారిసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

---

## వసతి గృహాల పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్,అక్టోబర్16,(ప్రభాతవార్త): ప్రభుత్వ వసతి గృహాల్లో ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల నిర్వహణ, పిల్లలపై వార్డెన్లు, ప్రిన్సిపల్స్ నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలన్నారు. వండగ సెలవులు ముగిసినందున విద్యార్థులు పూర్తిస్థాయిలో హాజరవుటకు చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి నివేదికలను తయారు చేయాలన్నారు. వసతి గృహాల నిర్వహణ తనిఖీలపై జిల్లాస్థాయి ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి వారి నుండి తగిన సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. జిల్లాలో దివ్యాంగుల సౌకర్యార్థం సదరం క్యాంపులు నిర్వహించాలని సంబందిత విభాగాల డాక్టర్లను అందుబాటులో ఉంచి స్లాట్ బుకింగ్ అంశాలపై ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో చదువుకుంటున్న పిల్లల యొక్క ఆరోగ్య పరిస్థితులను గమనిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో విద్య, వైద్యం, శానిటేషన్ తదితర ముఖ్యమైన అంశాలపై ప్రత్యేక అధికారులు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్‌టోప్పో, డిఆర్డిఒ పిడి మధుసూదన్‌రాజు, డియంహెచ్‌వో మురళీధర్, డాక్టర్ శ్రీనివాస్, డిఈవో, సాంఘిక సంక్షేమ అధికారిణి నర్మద, వసతి గృహాల ప్రిన్సిపల్స్, సంబందిత సిబ్బంది ఉన్నారు.



---

## నూతన చట్టాలను పకడ్బంధీగా అమలు చేయాలి

**-హన్మకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

ప్రభాతవార్త- సుబేదారి: అమలులోకి వచ్చిన నూతన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుదవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో రెవిన్యూ, పోలీస్, విద్య, విద్యుత్, రవాణా, ఎక్సైజ్, పౌర సరఫరాలు, మైనింగ్, యాంటీ నార్కోటిక్స్, వైద్య ఆరోగ్య, తదితర శాఖల ఉన్నతాధికారులతో భారతీయ నూతన న్యాయ చట్టాలు ఎన్ఫోర్స్‌మెంట్ రోడ్డు భద్రత అంశాలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ అవుతున్న రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలన్నారు. సమస్యలపై దృష్టి సారించేందుకు మండలం, జిల్లాస్థాయిలో అధికారుల సమన్వయంతో సమావేశాలను నిర్వహించాలన్నారు. వివిధ శాఖల అధికారులు



సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నూతనంగా న్యాయ చట్టాలు అమలులోకి వచ్చాయని అన్నారు. ఐపిసి స్థానంలో భారతీయ న్యాయ సహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినయం చట్టాలు అమలవుతున్నాయని అన్నారు. ఐపీసీ స్థానంలో భారతీయ న్యాయ సంహిత సీఆర్పీసీ స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, ఐఈఏ స్థానంలో భారతీయ సాక్ష్య అధ్యాయనం చట్టాలు అమలులోకి వచ్చాయన్నారు. ప్రస్తుతం సాంకేతికత ఎంతో పెరిగిందన్నారు. పెరిగిన సాంకేతితతో నేరాలు కూడా పెరుగుతున్నాయి అన్నారు. అదేవిధంగా నూతన చట్టాలలో మహిళలు, చిన్నారుల రక్షణకు భద్రతకు అనేక అంశాలు పొందు పరచి ఉన్నాయన్నారు.జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ శాఖ సంస్కరణలు చట్టాలు అమలు తీరుపై మంచి పేరు ఉందని అన్నారు. జిల్లాలో అధికారుల సమన్వయంతో ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రలాపాలు నియంత్రణకు తోడ్పాటునందించాలన్నారు. నూతన న్యాయ చట్టాలపై పోలీస్ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల పనితీరు, తీసుకుంటున్న చర్యలపై వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, డీఆర్వోవైవి గణేష్, డీసీపీ సలీమా, డీఈవో వాసంతి, డిఎంహెచ్‌వో డాక్టర్ లలితాదేవి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కే.నారాయణ, ఏసీపీలు ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

---

## జిల్లాకు చేరిన క్రీడా జ్యోతికి ఘనస్వాగతం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ జిల్లాకు చేరిన సీఎం కప్-2024 క్రీడాజ్యోతికి ఘనస్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న సీఎం కప్‌కు సంబంధించిన క్రీడా జ్యోతికి జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా, నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, డీసీపీ రాజమహేంద్రనాయక్ జెండా ఊపి ఘనస్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో యశ్వంతాపూర్ ఎల్లమ్మ గుడి నుంచి జనగామ చౌరస్తా వరకు జరిగిన ర్యాలీలో క్రీడాకారులు పాల్గొనగా భారీ ఎత్తున ర్యాలీ కొనసాగింది. ఈసందర్భంగా చౌరస్తా వద్ద జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక ఆరోగ్యంతోపాటు మానసికంగా ధృడంగా




ఉంటామని తెలిపారు. ప్రజల్లో అవగాహన కల్పించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువగా క్రీడాకారులు సీఎం కప్‌పోటీల్లో పాల్గొనేలా చేయడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశమన్నారు. జనగామ జిల్లాలో క్రీడాకారులు చాలా మంది ఉన్నారని, ఈ పోటీలలో జిల్లా కీర్తిని ఇనుమడింప చేయాలని క్రీడా జ్యోతితో ర్యాలీని నిర్వహించిన నిర్వాహకులను, పాల్గొన్న ప్రతీ ఒక్కరిని ప్రత్యేకంగా అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడల్లో మన జిల్లా క్రీడాకారులు విజయం సాధించాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో కొమురయ్య, ఏసీపీ పార్థసారథి, జిల్లా యువజన క్రీడల అధికారి బి.వెంకటరెడ్డి, కార్మికశాఖ అధికారి కుమారస్వామి, జిల్లాలోని క్రీడాకారులు, యువత, క్రీడా సంఘాల సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు టీఎస్ఎస్ కళాకారులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వార్డు ఆఫీసర్ల పాత్ర కీలకం

**-నిష్పక్షపాతంగా జరపాలి**

**-నగర మేయర్ గుండు సుధారాణి**

**-ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల నిర్వహణపై వార్డు ఆఫీసర్లకు శిక్షణ**

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులేషన్ స్కీమ్) దరఖాస్తుల పరిశీలనలో వార్డు ఆఫీసర్ల పాత్ర కీలకమని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం వార్డు ఆఫీసర్లతో ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలో 66 డివిజన్లకు చెందిన వార్డు అధికారులు క్షేత్రస్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను నిష్పక్షపాతంగా పారదర్శకంగా పరిశీలించాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ 12 బృందాలచే కొనసాగుతున్నప్పటికీ అనుకున్న స్థాయిలో నిర్వహణ జరగనందున ప్రభుత్వ ఆదేశాల మేరకు దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయడానికి వార్డు అధికారులను ఇందులో భాగస్వాములు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రేటర్ నగర పరిధిలో సుమారు 80వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిశీలించాల్సి ఉందని, ఇందు కోసం ఒక్కో వార్డు అధికారి సుమారు 1400 దరఖాస్తుల పరిశీలించాల్సి ఉందని, పరిశీలన వేగవంతంగా జరిగేలా నిత్యం పర్యవేక్షించుటకు పర్యవేక్షణాధికారులను నియమిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారులు అధికారులకు సహకరించి పరిశీలన సందర్భంలో సూచించిన ధ్రువ పత్రాలను అందజేయాలని మేయర్ తెలిపారు. అంతకు ముందు బల్దియా కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన శిక్షణలో వార్డు అధికారులకు దరఖాస్తుల పరిశీలన విధానాన్ని టౌన్‌ప్లానింగ్ అధికారులు దృశ్యమాధ్యమం ద్వారా వివరించారు. వార్డు ఆఫీసర్ల అనుమానాలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, సెక్రటరీ విజయలక్ష్మి, ఇన్‌ఛార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, టిపిఎస్‌లు, ఏర్షాద్, శ్రీకాంత్, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.



# సిఎం కప్ క్రీడాజ్యోతిని ప్రారంభించిన కలెక్టర్

**-రాష్ట్రంలో క్రీడలు ప్రోత్సహించేందుకే సిఎం కప్ పోటీలు**

**కలెక్టర్ డా.సత్యశారద**

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

గ్రామీణ స్థాయి నుంచి యువ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నవంబర్‌లో సిఎం కప్ పోటీలు నిర్వహిస్తుందని, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. సిఎం కప్ క్రీడోత్సవాలకు సంబంధించిన క్రీడాజ్యోతి ర్యాలీ బుధవారం ఉదయం వరంగల్‌కు చేరుకుంది. క్రీడాజ్యోతి ర్యాలీకి వరంగల్‌లోని పోచమ్మ మైదాన్ జంక్షన్ వద్ద వరంగల్ కలెక్టర్ డా.సత్యశారద, డిసిపి రవీందర్ ఘన స్వాగతం పలికి అనంతరం ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్యశారద మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్సు అథారిటీ ఆఫ్ ఇండియా వారు త్వరలో నిర్వహిస్తున్న సిఎం కప్ గురించి చైతన్యం కల్పించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువ క్రీడాకారులు పాల్గొనే విధంగా అవగాహన కల్పించడమే ర్యాలీ ఉద్దేశమన్నారు. మనజిల్లా నుంచి ప్రపంచ స్థాయిలో రాణించే విధంగా క్రీడాకారులు తయారు కావాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని, క్రీడల్లో మనజిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని సూచించారు. గ్రామీణ స్థాయి నుంచి యువత పెద్దఎత్తున సిఎం కప్ క్రీడల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



సిఎం కప్ టార్చ్ ర్యాలీ పోచమ్మమైదాన్ నుంచి ఎంజిఎం మీదుగా హన్మకొండ వెయ్యి స్థంభాల గుడి వరకు సుమారు 800 మంది క్రీడాభిమానులతో క్రీడాజ్యోతి సాగింది. అనంతరం కలెక్టర్ క్రీడా జ్యోతిని వెయ్యి స్థంభాల గుడి వద్ద హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపిలు రవీందర్, షేక్ సలీమా, జిల్లా యువజన క్రీడల అధికారి సత్యవాణి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్యాట్రన్ వరద రాజేశ్వరరావు, జనరల్ సెక్రటరీ కైలాస్ యాదవ్, పెట్టా అసోసియేషన్ అధ్యక్షులు వెంకన్న, కార్యదర్శి రఘువీర్, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ క్రీడా సంఘాల బాధ్యులు, పాఠశాలల పిటి, పిఈటిలు సిబ్బంది, క్రీడాకారులు, యువతి, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గార్ల శ్రీ వేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



గార్ల మండలం మర్రిగూడెంలో కొలువై ఉన్న శ్రీ వేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు 16న బుధవారం ప్రారంభం అయ్యాయి. 17న గురువారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణోత్సవం, కళ్యాణానికి అమ్మపాలెం గ్రామస్తులు మల్లం వారి వంశీకులు మల్లం వెంకట నారాయణ, కమల దంపతులు గ్రామం తరుపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు, మెట్టెలు, మంగళసూత్రం అందజేస్తారు. 18, 19న శుక్రవారం, శనివారాల్లో ప్రత్యేక పూజలు, 20న ఆదివారం తెప్పోత్సవం, హంసవాహన సేవ, 21న సోమవారం పారువేట, అశ్వవాహన సేవ, 22న మంగళవారం దోపోత్సవం, చక్రస్నానం, 23న బుధవారం సాయంత్రం 4 గంటలకు ఉత్సవ మూర్తులు గార్లకు తిరుగు ప్రయాణం ఉంటుందని ఆలయ కార్య నిర్వాహణాధికారి సమత, ఆలయ అర్చకులు రామాయణం గోవిందాచార్యులు, అచ్యుతాచార్యులు, అమ్మపాలెం గ్రామస్తులు, భక్తబృందం తెలియజేశారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధికార సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# ఎంజిఎంలో సంక్లిష్ట థైరాయిడ్ ఆపరేషన్ విజయవంతం

**ఎంజిఎం వైద్యబృందంపై ప్రశంసల జల్లు**

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

ఉత్తర తెలంగాణకు గుండెకాయ అయిన వరంగల్ ఎంజిఎం ప్రభుత్వ ఆస్పత్రిలో అతి సంక్లిష్టమైన థైరాయిడ్ గ్రంధిని ఆపరేషన్ ద్వారా తొలగించి వైద్య నిపుణులు చరిత్ర సృష్టించారు.వివరాల్లోకి వెళ్తే.. జన్ను వరలక్ష్మి 46 సంవత్సరాలు, హసన్‌పర్తికి చెందిన ఆమె పది సంవత్సరాల నుంచి థైరాయిడ్ గ్రంధి వాపు దాదాపు 25 సెంటిమీటర్లు ఉండడంతో ఆహారం మింగలేక ఎంతో ఇబ్బంది పడేది. ఎన్ని మందులు వాడినా ఫలితం లేకపోవడంతో వైద్యులు ఆపరేషన్ చేయక తప్పదని సలహా ఇచ్చారు. థైరాయిడ్ గ్రంధి మెడ మొత్తాన్ని ఆక్రమించి మెదడుకు రక్త ప్రసరణ చేసే నరాలను చుట్టుముట్టడంతో అవస్థ భరించేలక హైదరాబాద్ వెళ్లగా అక్కడి వైద్యులు ఆపరేషన్ అనంతరం ప్రాణహాని, గొంతు పడిపోయే ప్రమాదం ఉందని చేతులు ఎత్తేశారు. కాగా ఎంజిఎం రిటైర్డు ఆర్ఓం బందెల మోహన్‌రావు వరలక్ష్మిని ఎంజిఎంను సంప్రదించాలని సూచించారు. దీంతో ఆమె ఎంజిఎంకు వెళ్లగా ప్రొపెసర్ డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ వినోద్ కుమార్, దుస్సా వారి బృందం సంక్లిష్టమైన ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా వైద్యబృందాన్ని ఎంజిఎం సూపరిటెండెంట్ చిలక మురళీతోపాటు ప్రము వైద్య నిపుణులు ప్రత్యేకంగా అభినందించారు.






# ట్రేడ్ లైసెన్సుల జారీ లక్ష్యాన్ని సాధించాలి

**నగర మేయర్ గుండుసుధారాణి, కమిషనర్**



**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** ట్రేడ్ లైసెన్సుల జారీ లక్ష్యాన్ని సాధించాలని గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి అన్నారు.కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పారిశుధ్యం, పన్నుల సేకరణ, పారిశుధ్య వాహనాల స్థితిగతులు తదితర అంశాలపై బుధవారం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియా వ్యాప్తంగా పారిశుధ్య నిర్వహణ పక్కాగా జరగాలని, ఇంటింటి నుంచి తడి, పొడి చెత్త వేర్వేరుగా విధిగా సేకరించాలని, స్వచ్ఛ ఆటో డ్రైవర్లు ఇంటి యజమాని సంతకం లాగ్‌బుక్‌లో ఖచ్చితంగా తీసుకోవాలని శానిటరి ఇన్స్‌పెక్టర్లు పర్యవేక్షించాలన్నారు. వరుసగా మూడు రోజులుగా తడి, పొడి చెత్త అందించని ఇంటి యజమానికి పెనాల్టీలు వేయాలన్నారు. చికెన్, మటన్, ఫిష్ వ్యర్థాలను మురుగు కాల్వలో వేసే వారిపై పెనాల్టీలు వేయాలన్నారు. పారిశుధ్య వాహనాలను ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు వెంటనే అనుసంధానం చేయాలన్నారు. డివిజన్‌లో రోడ్లపై చెత్త వేసే వల్నేరబుల్ పాయింట్లను గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్‌ను అరికట్టేందుకు నియమించిన ఎన్‌ఫోర్సుమెంట్ టీంలు క్రియాశీలకంగా పని చేయాలన్నారు. దోమల నివారణకు ప్రతి డివిజన్‌కు ఒక ఫాగింగ్ మిషన్ అందుబాటులో ఉందని, ప్రణాళికా బద్ధంగా ఫాగింగ్ నిర్వహించాలన్నారు. కమిషనర్ డా.అశ్విని తానాజీ మాట్లాడుతూ ట్రేడ్ లైసెన్సుల వసూలు లక్ష్యం ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.11 కోట్లు కాగా కేవలం మూడు కోట్లు మాత్రమే వసూలు చేయడం జరిగిందని, మిగిలిన 8 కోట్ల రూపాయలు వచ్చే వారానికల్లా కనీసం 70 శాతం సేకరించాలని, ట్రేడ్ లైసెన్సులతో పాటు వారికి సమాంతరంగా ఆస్తిపన్ను, నల్లాపన్ను వసూలు చేయాలన్నారు. పారిశుధ్య వాహనాలు వెహికల్ షెడ్‌లో పెండింగ్‌లో ఉండకుండా త్వరగా మరమ్మతుల జరిగేలా ఇంజనీరింగ్ శానిటేషన్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. డివిజన్‌లో చెత్త సేకరణ ఏ రోజుకు ఈ రోజుకు జరగాలని, పారిశుధ్య కార్మికులు గైర్హాజరు కాకుండా చర్యలు తీసుకుంటూ హాజరు రిజిస్టర్ నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఆయా అంశాలపై నిర్ధేశించిన లక్ష్యాలను సాధించి వచ్చేవారం నిర్వహించే సమీక్షలో నివేదించాలన్నారు. ఈ సమావేశంలో సిఎంహెచ్ డాక్టర్ రాజిరెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, బయాలజిస్టు మాధవరెడ్డి, శానిటరీ సూపర్ వైజర్లు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

**గూడూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

మండలంలోని వెంగంపేట శివారు కేశవపట్నం, కోబల్‌తండా గ్రామాలలోని ప్రత్తి, వరి, మిర్చి పంటలను మహబూబాబాద్ ఎడిఎ శ్రీనివాసరావు 'బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పంటలు సాగు చేస్తున్న రైతులకు పలు సూచనలు చేసారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మిర్చికి పై ముడత, కింది ముడత, నల్లి సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వీటి నివారణకు జిగురు పూసిన పసుపురంగు అట్టలను ఎకరాకు 30 చొప్పున అమర్చుకోవాలని తెలిపారు. ముడత నివారణకు ఫిప్రోనిల్ లీటరు నీటికి 2 మి.లీ. కలిపి పిచికారి చేయాలని సూచించారు. కాంప్లెక్స్ ఎరువులను ఈ సమయంలో మోతాదుకు మించి వాడవద్దని తెలిపారు. క్షేత్ర సందర్శనలో ఎడిఎతో పాటు మండల వ్యవసాయాధికారి అబ్దుల్‌మాలిక్, ఎఇఓ అలేఖ్య పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

*తరిగొప్పుల, అక్టోబరు 16 ప్రభాతవార్త :*



తరిగొప్పుల మండలకేంద్రంలోని బొంతగట్టు నాగారం అంగన్‌వాడీ కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ పింకేష్‌కుమార్ బుధవారం తనిఖీ నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలో ఉండాల్సిన సదుపాయాలు, పిల్లల విద్యా సంరక్షణ తదితర అంశాలపై అంగన్వాడీ టీచర్లకు వివరించారు. అంగన్వాడీ కేంద్రానికి కావాల్సిన తాగునీరు, మరుగుదొడ్లు, ప్రహరీ నిర్మాణానికి సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆలేటి దేవేందర్, ఎంపీఓ మాలతి, ఐసీడీఎస్ డీ డబ్ల్యు ఫొరెన్స్, సీడీపీఓ రమాదేవి, సూపర్‌వైజర్ రంగమ్మ, పీఆర్ ఏఈ ప్రదీప్, డీఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాజు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఇంటింటికి కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అందుతాయి

*బచ్చన్నపేట, అక్టోబరు 16 ప్రభాతవార్త :*



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంటింటికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు చేరుతాయని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యానాథ్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ద్వారానే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. మట్టిరోడ్లతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని, మంజూరుకోసం మంత్రి సీతక్కను కలిసి నిధులు మంజూరు చేయించారని అన్నారు. కానీ టీఆర్ఎస్ నాయకులు మా ఎమ్మెల్యే నిధులు మంజూరుకు కృషిచేశాడని అనడం విడ్డూరంగా ఉందన్నారు. గత పది సంవత్సరాలుగా టీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటే జనగామను అభివృద్ధి చేయలేకపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోఆరోగ్యశ్రీ, ఉచిత బస్సు, 500లకే గ్యాస్, ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, రానున్న రోజుల్లో రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ప్రతీ ఇంటింటికి పథకాలు చేరుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే ఇన్ని పథకాలు అమలుచేసిప్రజల పాలన ప్రభుత్వమని నిరూపించుకుందన్నారు.

## విద్యుత్ ఘాతంతో పాడిగేదె మృతి

*పాలకుర్తి, అక్టోబరు 16 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలంలోని విస్నూర్ గ్రామానికిచెందిన వెన్నమనేని వివేకానంద రావుకు రైతుకు చెందిన సుమారు రూ.60వేల విలువ చేసే పాడిగేదె విద్యుత్‌ఘాతానికి గురై మృతిచెందింది. తన వ్యవసాయ బావివద్ద పాడిగేదెను మేతకోసం తీసుకవెళ్లగా సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అక్కడికక్కడే మృతిచెందిందని తెలిపారు. ప్రమాదాలకు నిలయంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను అధికారులు వెంటనే తొలగించి తనకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని బాధిత రైతు విజ్ఞప్తి చేశారు.

## పోతుల రాములు ఆర్థికసాయం

*బచ్చన్నపేట, అక్టోబరు 16 ప్రభాతవార్త :*

మండలంలోని పోచన్నపేట గ్రామానికి చెందిన మృతుల కుటుంబాలకు సామాజిక నాయకుడు పోతుల రాములు యాదవ్ ఆర్థికసాయం అందించారు. పోచన్నపేట గ్రామానికి చెందిన మృతురాలు పాల బాలమ్మ కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందించారు. అదేగ్రామానికి చెందిన మృతురాలు శ్రీపతిపుష్ప కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందించారు. ఈకార్యక్రమంలో కొక్కల కొండ బాబు, బుడిగె రామచంద్రం, వస్పరి నర్సింహులు, దత్రపు లాజర్, కొక్కలకొండ లింగయ్య, నీల పాపయ్య, కద్రాజు భిక్షపతి, దత్రపు దేవయ్య, బడి మల్లయ్య, మామిడి అయిలయ్య, శ్రీపతి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా స్థాయి వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

*పాలకుర్తి, అక్టోబరు 16 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో రాష్ట్ర విద్యాపరిరక్షణ కమిటీ పిలుపుమేరకు ఈనెల 20న జిల్లాలో నిర్వహించ తలపెట్టిన విద్యా పరిరక్షణ కమిటీ రౌండ్‌టేబుల్ సమావేశానికి పౌర సమాజాన్ని ఆహ్వానిస్తూ మండల విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓ పోతుగంటి నర్సయ్య చేతుల మీదుగా కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల విద్యాపరిరక్షణ కమిటీ బాధ్యులు చిదురాల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యా కార్పోరేటీకరణను కేంద్రీకరణను, కాషాయీకరణను ప్రోత్సహించే జాతీయ విద్యావిధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించి పాఠశాల విద్యావ్యవస్థను ధ్వంసంచేసే విధానాన్ని మానుకోవాలని, విద్యకు కేంద్రం పదిశాతం నిధులను, రాష్ట్రం ఇరవై శాతం నిధులను కేటాయించి రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి పరచాలని, అశాస్త్రీయమైన జీఓ 25ను ఉపసంహరించి ప్రతీ పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయ పోస్టు ప్రతీ తరగతికి ఒక ఉపాధ్యాయ నియామకాన్ని చేపట్టి 30వేల ప్రభుత్వ పాఠశాలలో సమగ్ర మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరచాలని, అదేవిధంగా పర్యవేక్షణ పదవులైన ఎంఈఓ డిప్యూటీ డీఈఓ, డీఈవో, డైట్ కళాశాల లెక్చరర్ పోస్టుల నుంచి మొదలుకొని యూనివర్సిటీ స్థాయిలో అన్నిపోస్టులను నియమించి తెలంగాణ విద్యావ్యవస్థను అభివృద్ధి పరచాలని విద్యాపరిరక్షణ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మండల విద్యాపరిరక్షణ కమిటీ బాధ్యులు పి.వెంకట్‌నర్సయ్య, ఎండి.షరీఫ్, ఎం.శ్రీనివాసు, ఎస్.శేషగిరిరావు, ఈ కమలాకర్‌రెడ్డి, డి.సూర్యప్రకాష్, ఎస్.బుచ్చయ్య పాల్గొన్నారు.

## చిన్నపెండ్యాలలో కార్డెన్‌సెర్చ్

*చిల్పూర్, అక్టోబరు 16 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలం చిన్నపెండ్యాల గ్రామంలో జడ్పీ పాఠశాల ఆవరణలో బుధవారం స్థానిక ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసీపీ భీమ్‌శర్మ, సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గ్రామాల ప్రజల అవసరాలకు అనుకూలంగా ఉపయోగపడే సీసీకెమెరాల ఉపయోగాలను వివరించారు. అనుమానం వచ్చిన వ్యక్తులు, ఏదైనా ప్రమాదం సంభవిస్తే వంద డయల్‌కు కాల్‌చేయాలని సూచించారు. గొడవలుజరిగితే పోలీసులకు ఫోన్‌చేసి పోలీసుల ద్వారా మీరు రక్షణ కోరుకోవాలని తెలిపారు. అదేవిధంగా సైబర్ నేరాల గురించి వివరించారు. కార్డెన్‌సెర్చ్‌లో ఏడువాహనాల పేపర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రఘునాథపల్లి ఎస్ఐ నరేష్‌యాదవ్, ఇతర పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను రద్దుచేయాలి

*దేవరుప్పుల, అక్టోబరు 16 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలంలోని ఆయా గ్రామాలలో అధికార పార్టీ నేతలే ఏకపక్షంగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు వేస్తున్నారని ఆ కమిటీలు రద్దుచేసి ప్రభుత్వ అధికారులు గ్రామసభల్లో కమిటీలను ఎంపికచేసి నియమించాలని బీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం దేవరుప్పుల ఎమ్మార్వో, ఎంపీడీవోలకు వినతిపత్రం అందచేశారు. ఈకార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి చింతరవి, పాక్స్ వైస్ చైర్మన్ నక్క రమేష్, మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ అనంతోజు కృష్ణమూర్తి, గండిపల్లి యాకయ్య, ఏఎంసీ డైరెక్టర్ నర్సింయములు, జెరిపోతుల సాయిలు వంగ అర్జున్, గొడుగు మల్లికార్జున్, కారుపోతుల భిక్షపతి, తాటిపల్లి మహేష్, తోటకూరి కిష్టయ్య, లోడంగి వెంకన్న, జోగు ఐలుమల్లు, మేడ విద్యాసాగర్, చింత యాదగిరి, భాషిపాక అబ్బయ్య, చింతసోమయ్య, చింత పర్శరాములు పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## విద్యుత్ సబ్‌స్టేషన్‌ను తనిఖీచేసిన డీఈ

*పాలకుర్తి, అక్టోబరు 16 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను డీఈ రాంబాబు ఆకస్మికంగా తనిఖీచేశారు. సేఫ్టీ మేజర్మెంట్స్, ఓల్టేజ్ హెచ్చుతగ్గుల మీద సలహాలు సూచనల అనంతరం భద్రత గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సబ్‌డివిజన్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏడీ రణధీర్, ఏఈలు సత్తయ్య, రాములు, సబ్ ఇజనీర్లు రాంబాబు, రాకేష్, మన్విత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులో డబ్బులు డ్రాచేసిన వారు తస్మాత్‌జాగ్రత్త..

*జనగామ టౌన్, అక్టోబరు 16 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా ప్రజలు బ్యాంకులలో డబ్బులు డ్రాచేసుకునే వారు డ్రా చేసిన తరువాత జాగ్రత్తగా ఉండాలని జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ ఆదేశాల మేరకు ఏసీపీ పార్థసారథి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఏసీపీ పార్థసారథి మాట్లాడుతూ జిల్లా ప్రజలు బ్యాంకులక వెళ్లి అక్కడ డబ్బులు డ్రా చేసి వాటిని తీసుకొని వెళ్లుతున్న క్రమంలో అపరిచిత వ్యక్తులు మీతోపాటు ప్రయాణించి మీ దృష్టిని మరల్చి అట్టి డబ్బులను దొంగతనం చేస్తున్నారని, ఈవిషయమై ప్రజలు బ్యాంకులకు వెళ్లినప్పుడు నగదు తీసుకవెళ్లుతున్నప్పుడు చుట్టుపక్కల మిమ్మలను అపరిచిత వ్యక్తులు ఎవరైనా గమనిస్తున్నట్లు అనిపించినట్లయితే వెంటనే 100కు డయల్‌చేయాలని లేదా స్థానిక ఎస్ఐ నెంబర్‌లకు గానీ, పోలీస్‌స్టేషన్ నంబర్‌గాని ఫోన్‌చేసి తెలియచేయాలని, అదేవిధంగా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## నియామక ఉత్తర్వులు అందచేత

*తరిగొప్పుల, అక్టోబరు 16 ప్రభాతవార్త :*

మండలంలో నూతనంగా డీఎస్సీ2024ద్వారా నియామకం పొందిన ఉపాధ్యాయులకు నియామక ఉత్తర్వులు, సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు జూన్‌లో బదిలీ అయ్యి ఇప్పటివరకు రిలీవ్ కానటువంటి వారి పాఠశాలల నియామక ఉత్తర్వులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బానోతు రవీందర్, మండల విద్యాశాఖ అధికారిణి నెల్లుట్ల జానకి బుధవారం అందచేశారు. ఈసందర్భంగా నూతన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ బోధనే లక్ష్యంగా విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని, మీ యొక్క వృత్తిని దైవంగా భావించి వృత్తిపట్ల నిబద్ధతతో పనిచేయాలని, ప్రతీ ఒక్క ఉపాధ్యాయులు కూడా విద్యాభివృద్ధిలో మండలాన్ని జనగాం జిల్లాలోని ముందు ఉంచాలని వివరించారు. సీఆర్‌పీ మహాలక్ష్మి, ఉపాధ్యాయులు కౌడ లక్ష్మీ నారాయణ, కొయ్యడ శ్రీరాములు, అమర్నాథ్, బత్తుల నరేందర్ పాల్గొన్నారు.



# పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

**-ఏఐఎఫ్‌డీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్**

నర్సంపేట, అక్టోబర్ 16, (ప్రభాతవార్త)

పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఏఐఎఫ్‌డీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు.బుధవారం స్థానిక నర్సంపేట పట్టణంలో ఏఐఎఫ్‌డీఎస్(అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య) వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11నెలలు కావస్తున్న పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్నాయని వాటిని విడుదల చేయకపోవడం విద్దూరంగా ఉందన్నారు.పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రాక బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలలు బందు చేయడం జరిగిందన్నారు.ఇందులో చదివే విద్యార్థులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని బుధవారం ప్రైవేట్ యజమాన్యం కళాశాలలు బంద్ చేయడం వల్ల పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రాక ప్రవేట్ కళాశాలలను మూసివేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ కళాశాలల యజమానులతో చర్చలు జరపకపోవడం విద్దూరంగా ఉందని మండిపడ్డారు.కళాశాలలో చదువుకునే పేద విద్యార్థుల పైన రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు సాధిస్తుందని అన్నారు. విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం విద్య విద్యార్థులకు అందని ద్రాక్షలాగా చేయడం సరైన పద్ధతి కాదని వెంటనే ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల యజమాన్యాలతో చర్చలు జరిపించి కళాశాలలో నడిపే విధంగా చూడాలని పేద విద్యార్థులకు న్యాయం చేకూర్చాలని అలాగే రాష్ట్రంలో చాలా గురుకులాలు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని వాటికి అద్దె చెల్లించకపోవడంతో వాటి యజమాన్యం తాళాలు వేయడం జరుగుతుందని అన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలపై స్పందించి విద్యార్థులకు న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు.



## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# కొసవాడలో అరకొర త్రాగునీటి సరఫరా

చెన్నారావుపేట, అక్టోబర్ 16, (ప్రభాతవార్త)



అరకొర సాగు నీటి సరఫరాతో స్థానికులు ఇబ్బంది పడుతున్న దుస్థితి మండల కేంద్రం చెన్నారావుపేటలోని కొసవాడలో నెలకొంది. కొసవాడ ప్రాంతమంతా ఇళ్లలోకి సాగునీటి సరఫరా కోసం సమీపంలోని పోచమ్మ గుడి వద్ద రక్షిత మంచినీటి బావి ఉందన్నారు. ఇట్టి బావి ద్వారా నిత్యం సరఫరా కావాల్సిన సాగునీరు రెండు మూడు రోజులకు ఒకమారు పంపిణీ చేస్తున్నామన్నారు. మంచినీరు సైతం కొద్దిగా మాత్రమే వస్తున్నాయంటున్నారు. కొన్ని వాడలకు పుష్కలంగా ఇస్తూ తమకు మాత్రం చాలిచాలని నీళ్లు ఇస్తున్నారన్నారు. దీంతో తాము ఇబ్బంది పడుతున్నామంటున్నారు.

-బావి చుట్టు పిచ్చి మొక్కలు....:కాగా రక్షిత మంచినీటి చుట్టు పిచ్చిమొక్కలు పేరుకుపోయాయంటున్నారు. చెత్తాచెదారం అంతా నీటిలోనే పడుతుందంటున్నారు. అంతేగాక పాములు, పక్షులు సైతం పడిచనిపోయిన సంఘటనలు ఉన్నాయంటున్నారు. బావిని శుద్ధి చేయగా నీటిని అలానే సరఫరా చేస్తున్నారంటున్నారు. సాగునీటికి ఇబ్బందులు పడుతున్నా గ్రామపంచాయతీ పట్టించుకోవడం లేదంటున్నారు. ఇక పోతే గ్రామానికి ఉన్న ప్రత్యేకాధికారి వచ్చిన సందర్భాలు లేవంటున్నారు. సర్పంచ్‌లు లేని సమయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన ప్రత్యేకాధికారులు పత్తా లేకుండా పోయాయంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి త్రాగునీటి సరఫరా నిత్యం జరిగేలా చూడాలని వారు కోరుతున్నారు.

# మద్దికాయల ఓంకార్ గారి 16వ వర్ధంతి పక్షోత్సవాలను జయప్రదం చేయండి

**-ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్**

నర్సంపేట, అక్టోబర్ 16, (ప్రభాతవార్త)



మార్క్సిస్ట్ మేధావి ఎంసిపిఐ(యు) వ్యవస్థాపకులు అమరజీవి మద్దికాయల ఓంకార్ గారి 16వ వర్ధంతి పక్షోత్సవాలను జయప్రదం చేయాలని ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ పిలుపునిచ్చారు.బుధవారం నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్ ఆవరణలో అమరజీవి, అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ గారి 16వ వర్ధంతి పక్షోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ మాట్లాడుతూ ఓంకార్ గారి రాజకీయ జీవితాన్ని నేటి తరం తెలుసుకోవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు.ఈ వర్ధంతి పక్షోత్సవాలను అక్టోబర్ 17 నుండి 31వరకు డివిజన్ వ్యాప్తంగా సభలు,సమావేశాలను ఏర్పాటు చేస్తూ అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ గారి చరిత్రను నేటి తరానికి తెలియజేసి చైతన్యపరుస్తామని,ఈ 16వ వర్ధంతి ప్రారంభ సభ గీసుగొండ మండలం మచ్చాపురం వద్దగల ఓంకార్ గారి 125 అడుగుల ఎత్తుగల స్మారక స్థూపం వద్ద ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని,ముగింపు సభ ఈ నెల చివరలో నర్సంపేటలో ఉంటుందని,మచ్చాపూర్‌లో జరిగే ప్రారంభ వర్ధంతి సభకు పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, కొత్తకొండ రాజమౌళి, కలకోట్ల యాదగిరి, కెశెట్టి సదానందం, గాజుల వెంకటయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**-మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్**

చెన్నారావుపేట, అక్టోబర్ 16, (ప్రభాతవార్త)



కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా చెన్నారావుపేట గ్రామంలోని కోపాకులచెరువులో బుధవారం చేపపిల్లలను పంపిణీ చేపట్టారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. సంక్షేమ అభివృద్ధి పథకాలను అందించడమే లక్ష్యమన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి చెరువులు కుంటలకు అభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే మాధవరెడ్డి మరిన్ని పథకాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపిలు వీరారెడ్డి, యుగేందర్, నెన్నెబోయిన రమేష్‌యాదవ్, మంచాల సదయ్య, సిద్దెన రవి, గజ్జి రాజు, యూత్ అధ్యక్షులు హరీష్, శ్రీను, కుమారస్వామి, మత్స్యకార్మిక సంఘం అధ్యక్షుడు చింతకాయల నరేందర్, కార్యదర్శి వరంగంటి సంతోష్‌కుమార్, కుల పెద్దలు హంస మహేందర్, హంస నరేష్, జట్టబోయిన వీరభద్రయ్య, డైరెక్టర్లు లక్క కుమారస్వామి, ముత్యం రాజు, పిట్టల సమ్మయ్య, హంస సాంబయ్య, జెట్టబోయిన బిక్షపతి తదితరులు ఉన్నారు.

# కానిస్టేబుల్ ధరణికి ఘన నివాళి

నల్లబెల్లి, అక్టోబర్ 16, (ప్రభాతవార్త)

ఇటీవల ప్రమాదవశాత్తు పోలీస్ కోటర్స్‌లో అగ్ని ప్రమాదానికి గురై మృతిచెందిన కానిస్టేబుల్ ధరణికి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో అంబేద్కర్ విగ్రహం ముందు బుధవారం వివిధ సంఘాల నాయకులు ఘన నివాళి అర్పించడంతో పాటు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ విధి నిర్వాహణలో ఎలాంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా వ్యవహరించిన సోదరి కానిస్టేబుల్ ధరణి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలతో సోదరి భావంతో కలివిడిగా ఉండేదని అలాంటి మహిళా కానిస్టేబుల్ ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతై మృతిచెందడం బాధాకరమన్నారు. అనంతరం ఆమె చిత్రపటం ముందు శ్రద్ధాంజలి ఘటించి మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం దళిత కుటుంబానికి చెందిన కానిస్టేబుల్ ధరణి మృతి సంఘటనలో కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ కొలువును కేటాయించడంతో పాటు 25లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబానికి అందజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ప్రభుత్వాన్ని కోరారు. వివిధ సంఘాల నాయకులు నాగెల్లి ప్రకాష్, తోకల మల్లయ్య, ఉప్పుల భద్రయ్య, మల్లేశం, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# దోమలను లార్వాదశలోనే నిర్మూలించాలి

**-అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య**

నర్సంపేట, అక్టోబర్ 16, (ప్రభాతవార్త)



మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులకు కారణమైన దోమలను లార్వా దశలోనే నిర్మూలించాలని వైద్య ఆరోగ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య అన్నారు. మండలంలోని లానోజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నాగుర్లపల్లెలో డెంగ్యూ వ్యాధి నిర్ధారణ కావడంతో సిబ్బంది బుధవారం నివారణ చర్యలు చేపట్టారు. పలు ఇళ్లలో దోమల మందు పిచికారి చేసి నిల్వ ఉన్న మురుగునీటిని తొలగించారు. అలాగే పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కాగా రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ ఆకస్మికంగా గ్రామాన్ని సందర్శించారు. వ్యాధులను అరికట్టడంలో ఎలాంటి ప్రణాళిక రూపొందించారు. తీసుకోవాల్సిన చర్యలపై వివరించి అందుకు సంబంధించిన రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ఇంకా పూర్తి స్థాయిలో అదుపులోకి రాలేదన్నారు. దీంతో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఫీవర్ సర్వే చేస్తూ రోగులను గుర్తించి వైద్య సేవలు అందించాలన్నారు. ఏ మాత్రం నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ మలేరియా అధికారి నంద, హెచ్‌ఈవో అజయ్‌కుమార్, ల్యాబ్ టెక్నిషియన్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# అంబర్ ప్యాకిట్ల పట్టివేత

నర్సంపేట, అక్టోబర్ 16, (ప్రభాతవార్త)



నర్సంపేట పట్టణంలో అంబర్, ప్యాకిట్లను పట్టుకున్నట్లు పట్టణ సిఐ రమణ మూర్తి, ఎస్ఐ రవికుమార్ తెలిపారు. పట్టణంలోని మనోహర్ కిరాణంలో ఎలాంటి అనుమ తులు లేకుండా అక్రమంగా అమ్ము తున్న 10700 రూపా యల విలువ గల పొగాకు ఉత్పత్తులైన అంబర్, గుట్కాలను స్వాధీనం చేసుకున్నట్లు షాపు యజమానిపై కేసు నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు.

# అన్న ఇంటిపై బంధువులతో కలిసి తమ్ముడు దాడి

-ఇంట్లోని విలువైన సామాగ్రి ధ్వంసం

-దాడిలో 4 లక్షలకు పైగా నష్టం వాటిలినట్లు బాధితుల ఫిర్యాదు

-బుద్దారం గ్రామంలో ఘటన

-కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు

*గణపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త*



అన్న ఇంటిపై తమ్ముడు దాడి చేసిన ఘటన గణపురం మండలంలోని బుద్దారం గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బుద్దారం గ్రామంలో గంధం సమ్మయ్య తన మొదటి భార్య మృతిచెందగా రెండో భార్యగా వెంకటలక్ష్మిని వివాహం చేసుకున్నాడు. అప్పటికే సమ్మయ్యకు మొదటి భార్య సంతానమైన కుమారస్వామి పరమేష్‌లు ఉన్నారు. కాగా రెండో భార్య వెంకటలక్ష్మికి కొడుకు నాగరాజు ఉన్నాడు. ఈ క్రమంలో సమ్మయ్య కూడా మృతి చెందడంతో పినతల్లికి మొదటి భార్య సంతానానికి ఆస్తి విషయం తెరపైకి వచ్చింది. తండ్రి ఉన్న సమయంలో నాలుగు రూములు పాత ఇంటిలో వారి పినతల్లి ఒక రూమ్‌లో ఉంటుంది. తండ్రి సంపాదించిన ఆస్తిని సమానంగా పంచకుండా వారి ఆధీనంలో ఉంచుకోవడంతో మొదటి భార్య కుమారులకు రెండో భార్య కుమారునికి మధ్య గొడవ తలెత్తింది. ఈ విషయమై పలుమార్లు పంచాయతీలు కూడా జరిగాయి. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం మొదటి భార్య కుమారులు రెండో భార్య అయిన వెంకటలక్ష్మి పై దాడి చేయడంతో వారు డైయల్ 100 కు ఫోన్ చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు ఘటనకు సంబందించి వివరాలు సేకరించి స్టేషన్‌కు రావాలని సమాచారం ఇచ్చారు. అప్పటికే వెంకటలక్ష్మిని వారి కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత రెండవ భార్య వెంకటలక్ష్మి కుమారుడైన నాగరాజు (నరేష్) అతని బంధువులైన దయ్యాల గణేష్ హనుమకొండకు చెందిన నరేష్ సోదారి మంజేల దేవేంద్ర గణపురం మండల కేంద్రానికి చెందిన వల్లెపు శంకరమ్మ, వల్లేపు హరీష్ వల్లెపు తిరుపతి, అలకుంట సురేష్, తమ్మిశెట్టి సమ్మమ్మలు కుమారస్వామిని, పరమేశ్వర్‌ను చంపుతామనే విషయం కుమారస్వామి హెచ్చరించారు. దీంతో రెండు కుటుంబాలవాళ్ళు ఇంట్లో నుండి వెల్లిపోయారు. అనంతరం పైన పేర్కొన్న వ్యక్తులు కుమారస్వామి పరమేశ్వర్‌ల ఇంటిపై విచక్షణ రహితంగా దాడి చేసి ఇంట్లోని సామాగ్రి విలువ రెండు లక్షలు కాగా బీరువాలో పెట్టిన 60 వేలుతో పాటు బంగారు వెండి అభరణాలు కలిపి మొత్తం నాలుగు లక్షలకు పైగా నష్టం వాటిలినట్లు బాధితులు కుమారస్వామి పరమేశ్‌లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇరు వర్గాల ఫిర్యాదులను స్వీకరించిన పోలీసులు సంఘలన స్థలాన్ని సందర్శించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటనలో పాల్గొన్న వారందరినీ గుర్తించడం జరిగిందని అందరిపై కేసును నమోదు చేయడం జరుగుతుందని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు.

జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

## భూపాలపల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

-టిప్పర్ - ద్విచక్ర వాహనం ఢీ

-ప్రమాదంలో ఒకరు మృతి

-ఇద్దరి పరిస్థితి విషమం

*భూపాలపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త*



భూపాలపల్లి జిల్లాలో బుధవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బైక్ టిప్పర్ లారీని ఢీకొట్టడంతో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ విసాదకర సంఘటన భూపాలపల్లి ములుగు జిల్లా మధ్యలోని పెద్దాపురం గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గణపురం మండలం పరుశరాంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జంగుపల్లి గ్రామానికి చెందిన పేరాల వెంకటేష్, జక్కరాజు జస్వంత్, వేముల బన్ని అనే ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపనై సమీప గ్రామమైన పెద్దాపురానికి వెల్లి వస్తుండగా ఎదురుగా వస్తున్న ఇసుక టిప్పర్ లారీని ఢీకొట్టారు. దీంతో బైక్‌పై ఉన్న పేరాల వెంకటేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. జస్వంత్, బన్నీలకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో భూపాలపల్లికి తరలించారు.

## రోడ్డుకు ఇరువైపుల పిచ్చిమొక్కల తొలగింపు

-కాంగ్రెస్ నాయకులకు అభినందనలు తెలిపిన గ్రామస్తులు

*రేగొండ(భూపాలపల్లి), అక్టోబర్ 16, ప్రభాతవార్త*



మండల కేంద్రం నుండి పెద్దంపల్లి మీదుగా భాగీర్తిపేట, దుంపిల్లపల్లి వెల్లె రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలతో వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం విదితమే. ఈమేరకు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు స్పందించిన భాగిర్తిపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు బుధవారం సొంత డబ్బులతో పిచ్చి మొక్కల తొలగింపు చర్యలు చేపట్టారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన మొక్కలను తొలిగించి, తాత్కాలికంగా రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చివేశారు. రోడ్డు చుట్టపక్కల ఉన్న రైతులు రోడ్డును తవ్వుకుంటూ రోడ్డు వెడల్పును తగ్గించారని, స్థానిక అధికారులు స్పందించి వారిపై చర్యలు చేపట్టి రోడ్డు వెడల్పు పనులను చేపట్టాలని వారు సూచించారు. తరచూ ప్రమాదాలకు గురయ్యే ఈ మార్గంలో ఎట్టకేలకు స్పందించి, ప్రమాదాల నివారణకు కారకులైన కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ భాగిర్తిపేట, దుంపిల్లపల్లె గ్రామ ప్రజల నుంచి అభినందనలు వెలువత్తుతున్నాయి.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలు శిక్ష

*చిట్యాల, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

మండలంలోని చింతకుంట రామయ్యపల్లి గ్రామానికి చెందిన పడిదల దేవేందర్ రావుకు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జడ్జి రెండు రోజుల జైలు శిక్ష రూ వెయ్యి జరిమానా విధించినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. దేవేందర్ రావు మద్యం సేవించి, బైక్ నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికినట్లు తెలిపారు. జేఎఫ్‌సిఎం కోర్టుకి తరలించగా జడ్జి జరిమానాతో పాటు, రెండు రోజులు శిక్ష విధించినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. వాహనదారులు మద్యం సేవించి, వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

-ప్రభుత్వ డిగ్రీ కళాశాలల యాజమాన్యలతో చర్చలు జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలి

-వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల యాజమాన్యలతో చర్చలు జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలి వామపక్ష విద్యార్థి సంఘాలు పీడిఎస్‌యు, ఏఐఎస్ఎఫ్, యూఎస్ఎఫ్ఐ, ఎఐఎస్‌బి, పీడీఎస్‌యు విద్యార్థి సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల బాధ్యులు మొగిళివెంకటరెడ్డి, బాషబోయిన సంతోష్, నరసింహారావు, హాకిమ్ నవీనద్, మాలోతు రాజేష్‌నాయక్‌లు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలలో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ గత మూడు సంవత్సరాలుగా ఇవ్వడం లేదని డిగ్రీ కళాశాలకు బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం విద్యార్థులకు కావాల్సిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ మూడు సంవత్సరాలుగా విడుదల చేయటం లేదు, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థులను పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని అన్నారు. నేడు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ అనేది ఒక బర్నింగ్ సమస్యగా ఉన్నదన్నారు. డిగ్రీ కళాశాలల బందు నిర్వహించడం వల్ల విద్యార్థులు చదువులకి ఆటంకం కలుగుతుందని ప్రభుత్వం స్పందించిన డిగ్రీ కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి కళాశాలతో తెరిపించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా ప్రపంచ అనస్థీషియా డాక్టర్‌ల దినోత్సవ వేడుకలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

ప్రపంచ అనస్థీషియా డాక్టర్‌ల దినోత్సవం సందర్భంగా భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్‌లో గల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో అనస్థీషియా డాక్టర్‌లందరూ ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. డా.కోటిరెడ్డి, డా.లోకేష్, డా.మల్లేష్‌లు మాట్లాడుతూ .. సర్జరీలు జరిగేటప్పుడు అనస్థీషియా డాక్టర్‌ల యొక్క ప్రాముఖ్యత, వారి విలువైన సేవలు గురించి కొనియాడారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలి

*నర్సంపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త*



పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్, ఏబీవీఎఫ్, డీవైవెఫ్ఐ, ఎంఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి ప్రార్థసారథి విద్యార్థి బొట్ల నరేష్ గడ్డమీది బాలకృష్ణ, చింతం సిద్దూ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిపోతుందని పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు భవనాలు, రెంటులు కట్టలేక కరెంటు బిల్లులు కట్టలేక ప్రైవేటు విద్యాసంస్థలు మూసేసే పరిస్థితికి వచ్చాయని విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ రాక పై చదువులకు వెళ్లడానికి సర్టిఫికెట్లు తీసుకోవడానికి డబ్బులు కట్టలేక పేద విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయాలని, పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలతో ప్రభుత్వం చర్యలు జరిపి విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపాలి విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని, విద్యారంగ సమస్యలన్నింటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థుల జీవితాలతోనే వెలుగులు నింపాలని విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థి నాయకులు, రాజేష్, స్టాలిన్, ఇబ్రహీం, అశోక్, శ్రీధర్ పాల్గొన్నారు.

## విధుల్లోకి చేరిన ఇద్దరు నూతన ఉపాధ్యాయులు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలంలో ఇద్దరు నూతన ఉపాధ్యాయులు బుధవారం విధుల్లోకి చేరారు. డీఎస్సీ 2024 ద్వారా ఎంపికైన ఇద్దరు ఎస్‌జీటీలైన టీ.రోజారాణి, ఎస్కే అమీనాభిలను ప్రభుత్వ బాలికోన్నత పాతశాలకు కేటాయించారు. ఈ సందర్భంగా ఎంఈవో టీ.రమ స్వాగతం పలికారు. ఇద్దరూ ఉపాధ్యాయులు బయోసైన్స్ సబ్జెక్టును బోధించనున్నారు. ఈ సందర్భంగా నూతనంగా విధుల్లో చేరుతున్న ఉపాధ్యాయులను ఉద్దేశించి ఎంఈవో మాట్లాడుతూ .. నూతన ఉపాధ్యాయులందరూ క్రమశిక్షణతో కాల నిర్ణయ పట్టికను పాటించి విద్యార్థులకు మంచి విద్యాబోధనతో వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా బోధించాలన్నారు.

## తీన్మార్ తల్వార్ టివి యూట్యూబ్ చానెల్‌పై చర్యలు తీసుకోవాలి

*మహబూబాబాద్,అక్టోబర్16,ప్రభాతవార్త:*



మున్నూరుకాపుల అస్థిత్వంపై తీన్మార్ తల్వార్ టివి అనే పేరుతో ఉన్న యూట్యూబ్ చానెల్‌లో కొప్పు రాములు తాత వేషంలో ఉండి పరుషపదజాలంతో మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని వెంటనే అతనితో పాటు చానెల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మున్నూరుకాపు సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి మద్దెల రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం సంఘం నాయకులతో కలసి పోలీస్ స్టేషన్‌లో సిఐకి పిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్నూరుకాపులు వలసవాదులు, మోసగాళ్లని దూషిస్తూ యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేస్తున్నారని మున్నూరుకాపుల ఐకమత్యాన్ని చూసి ఓర్వలేని కొందరు ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. బిసిలపై ఎన్ని కుట్రలు చేసినా రాబోయే బిసి రాజ్యాన్ని ఎవరు ఆపలేరన్నారు. ఇట్టి సంఘటన వెనుక ఎంతటి వారున్నా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిట్టల శ్రీకాంత్, సుధాకర్, చంద్రశేఖర్, మార్నేని కిరణ్‌కుమార్, శ్రీనివాస్, సతీష్, ఉపేందర్, వెంకన్న, రామరాజు, ప్రవీణ్, శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా ఉండాలి

**-ఫౌండర్ డాక్టర్ భూక్య లాల్‌సింగ్**

*మరిపెడ,అక్టోబర్16,ప్రభాతవార్త:*



వరద ముంపునకు గురైన బాధితులను ఆదుకోవడానికి మానవత్వంతో సేవ చేయాలని బడావో బంజారా బడావా బంజార ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ భూక్య లజారస్ లాల్‌సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని సీతారాంపురం తండాలో వరధ బాధితులకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంతో గత 25ఏళ్లుగా సంబంధాలు ఉన్నాయని అన్నారు. ఆలస్యమైన ఈ ప్రాంత వాసులను కలసి వారికి ఎంతోకొంత సహాయం చేయాలనే తలంపుతో తండాకు రావడం జరిగిందన్నారు. వరధ తాకిడికి భయపడిన వారు ఇంకా భయం గుప్పెట్లో నుండి బయటకు రాలేకపోతున్నారని అందరూ ధైర్యంగా ఉంటూ అన్నింటిని ఎదుర్కొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు లక్ష్మిలక్‌పతి, లచ్చన్న, ఆనంద్, ప్రేమ్‌సాగర్‌సింగ్, సోలోమెన్, రామాచారి, మన్సూర్‌నాయక్, బాలరాజు, సందీప్, సుధాకర్, శంకర్, కిరణ్, సంగీత, రాజ్‌కుమార్, శ్రీనివాస్, ఉపేందర్ తండావాసులు ఉన్నారు.

## వ్యాది నిరోదక టీకాలు అందజేయాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్16,ప్రభాతవార్త:*

వ్యాది నిరోదక టీకాలును తప్పనిసరిగా ఇవ్వాలని సబ్‌యూనిట్ ఆఫిసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక హన్మంతునిగడ్డ వద్ద ఏర్పాటు చేసిన వ్యాది నిరోదక టీకా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమ్ సెంటర్‌కు వచ్చే వారి వ్యాదులను పరిశీలించి సంబందిత మందులను అందజేయాలన్నారు. అదేవిధంగా దీర్ఘకాలిక వ్యాదులైన షుగర్, బిపి, టిబి, లెప్రసి వ్యాదులకు కూడా మందులు ఇవ్వాలని అన్నారు. డ్రైడేను పరిశీలించి తిమోపాస్ బ్లీచింగ్ చల్లాలని అన్నారు. గోపాలపురం అంగన్వాడి సెంటర్ నందు పిల్లలను పరిశీలించి వారు రక్తహీనతకు గురికాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రవీందర్, ఎంఎల్‌హెచ్‌పి దీపిక, ఏఎన్ఎం ఉమారాణి, అరుణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## లింగ నిర్ధారణ చట్టరిత్యా నేరం

*మహబూబాబాద్,అక్టోబర్16,ప్రభాతవార్త:*



లింగ నిర్ధారణ చట్టరిత్యం నేరం అని మాతా శిశుసంక్షేమ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం అన్నారు. బుధవార ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్‌రెడ్డితో కలసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చిన వారి వివరాలు, స్కానింగ్ నిర్వహించిన వారి వివరాలు, పూర్తి ఇంటిపేరు, ఇంటి నెంబర్, చిరునామా, మొబైల్ నెంబరు కచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఫామ్-ఎఫ్ రికార్డులు సక్రమంగా ఉండాలని ప్రతి నెల 5వ తేదీ లోపల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి కచ్చితంగా పంపించాలన్నారు. ఎంటిపి నియమాలకు వ్యతిరేకంగా అబార్షన్‌లు చేయకూడదని అలాగే ప్రసవాల రేటు పెంచాలని అన్నారు. ఆసుపత్రుల్లో పిల్లల మరణాలు, మాతృ మరణాలు సంభవించినట్లైతే వివరాలను కార్యాలయంలో అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన వారికి సాధారణ ప్రసవం గూర్చి ముందే సలహాలు, కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. ఈ తనిఖిల్లో వారి వెంట జిల్లా డిప్యూటి మాస్‌మీడియా ఆఫీసర్ ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు తదితరులు ఉన్నారు.

## ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

**క్రీడల్లో గెలుపోటములు సహజమే**

*మరిపెడ,అక్టోబర్16,ప్రభాతవార్త:*



క్రీడల్లో గెలుపోటములు సహజమేనని జిల్లా యోజన యూత్ అధ్యక్షుడు జర్పుల విజయ్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని వీరారం గ్రామంలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామాల్లో నిర్వహించిన మూడురోజుల క్రికెట్, కబడ్డి టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్లకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కోలాహలంగా ఎంతో ఉత్సాహంగా సాగిన వీరారం క్రికెట్ లీగ్ విజయవంతంగా పూర్తి అయినందున సంతోషం వ్యక్తం చేశారు. ఓడిన జట్లు క్రీడాస్ఫూర్తిని చాటాయన్నారు. పండగ అంటేనే గ్రామాల్లో ఎంతో సందడిగా ఉంటుందని అలాంటి సమయంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించుకోవడంతో మరింత సందడి వాతావరణం నెలకొందన్నారు. ప్రతియెటా ఇదేరీతిలో టోర్నమెంట్‌లు కొనసాగాలని ఈ క్రీడలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అజ్మీర భావ్‌సింగ్, బానోత్ సురేష్, గుగులోతు సోమ, మహేష్, మంగిలాల్, నర్సింహ, ప్రసాద్, కళ్యాణ్, చరణ్, మధు, నవీన్, ఉదయ్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో సూడిగేదె మృతి

*మరిపెడ,అక్టోబర్16,ప్రభాతవార్త:*



విద్యుదా ఘాతంతో సూడిగేదె మృతిచెందిన సంఘటన మండలంలోని ఎల్లంపేట గ్రామంలో బుధ వారం చోటుచేసుకుంది. బాధిత రైతు కథనం ప్రకారం ఎల్లంపేట గ్రామానికి చెందిన రైతు సారంగుల వెంకన్న ఉదయం గేదెను మేత కోసం పొలం వద్దకు తీసుకెళ్లాడు. ఇటీవల వీచిన ఈదురుగాలులకు విద్యుత్ తీగెలు తెగిపడడంతో మేతకు వెళ్లిన గేదె పత్తిచెనులో తెగిపడి ఉన్న విద్యుత్ తీగెలకు ప్రమాధవశాత్తు తగిలడంతో అక్కడికక్కడే మృతిచెందింది. మృతిచెందిన గేదె విలువ సుమారు 90వేలు ఉంటుందని రైతు బోరున విలపించాడు. గేదె మృతిచెందడంతో ఉపాధి కోల్పోయానని తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకున్నాడు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## రాజకీయాలకు అతీతంగా ఇంధిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలి

*గార్ల, అక్టోబర్16 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించిన దిశగా రాజకీయ పార్టిలకు అతీతంగా మండలంలో ఇంధిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని సిఐపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో ఎమ్మెల్యే కోరంకనకయ్య, మండల కాంగ్రెస్ నాయకులను కోరారు. ప్రభుత్వం వెల్లడించిన నిబంధనలు అనుసరించి గ్రామపంచాయితీ సర్పంచ్, లేదా పంచాయితీ ప్రత్యేక అధికారి చైర్మన్ ఉంటారని, పంచాయితీ కార్యదర్శి కన్వీనర్‌గా వ్యవహరిస్తారని, స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు, ఇద్దరు, ముగ్గురు పురుషులు సభ్యులుగా ఉంటారని విధి విధానాలను పొందపరిచారని పెర్కొన్నారు. అధికార పార్టికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు తమిష్టారాజ్యంగా మిగితా రాజకీయపార్టిలను సభ్యులుగా చేర్చుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తు, పార్టి కార్యకర్తలను మాత్రమే కమిటీలుగా వేసుకొని స్థానిక ఎమ్మెల్యే అనుమతికి పేర్లు అందజేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బిసిరునాలు, దళితబంధు రుణాలు, డబుల్‌బెడ్ ఇండ్లు కేవలం గులాబిపార్టి కార్యకర్తలకే ఇవ్వడంతో గతప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, స్థానిక నాయకులు ప్రత్యేకదృష్టి సారించి ఇంధిరమ్మ కమిటిలు ఏకపక్షంగా కాక ప్రభుత్వ నిబంధనలు పాటించి అందరికి సమన్యాయం జరిగేలా చూడాలని లేనియెడలా దశలవారిగా ఆందళోనలు చేపడుతామని హెచ్చరించారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

*చిన్నగూడూరు,అక్టోబర్16,ప్రభాతవార్త:*



మండలంలోని సమర్ధ విద్యానికేతన్ పాఠశాలలో యాజమాన్యం అధ్యక్షతన బుధవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండర్ స్పెషలిస్ట్ అరుణ మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, హెల్ప్‌లైన్ నెంబర్‌లు 1098,181,100,1930 గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అనిత, శృతి , మహిళా సాధికారిత కేంద్రం స్టాఫ్ సౌజన్య, సంధ్యరాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## జయముఖిలో హృదయ పునరుద్ధరణ దినోత్సవం వేడుకలు

*చెన్నారావుపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

స్థానిక జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో బుదవారం ప్రపంచ హృదయ పునరుద్దరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 16న చేపట్టే వేడుకల్లో భాగంగా హృదయ స్తంభన గురించి అవగాహన పెంచడం ప్రజలకు కార్డియో-పల్మనరీ-రీససిటేషన(సీపీఆర్) నిర్వహించారు. సీపీఆర్ అవుట్- ఆఫ్-హాస్పిటల్ హార్ట్ అరెస్ట్ నుండి మనుగడ అవకాశాలను గణనీయంగా మెరుగుపరుస్తుంది. వివరించారు. నిషాత్ ఆధ్వర్యంలో శాలిని, స్వేతలు విద్యార్థులు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వాసుదేవమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ ప్రాణరక్షణ పద్దతి నేర్చుకోవాలి, అతస్యవస పరిస్థితులు ప్రాణాలను కాపాడుతాయని అన్నారు.

## 20మందికి నియామక పత్రాలు

నెల్లికుదురు,అక్టోబర్ 16,ప్రభాతవార్త



ఇటీవల డిఎస్సీ 2024లో ఎంపికై మండలానికి కేటాయించబడిన 20మంది ఉపాద్యాయుని,ఉపాద్యాయులకు నియామక పత్రాలు అందచేసినట్లు ఎంఈఓ రాందాస్ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ...నియామక పత్రాలు అందించిన వారిలో 18మంది ఎస్‌జిటిలతోపాటు 02 స్కూల్ అసిస్టెంట్ ఉపాద్యాయులకు నియామకపత్రాలను మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో అందచేశామని,వారు అయా కాంప్లెక్సు ఎచ్‌ఎంలకు రిపోర్టుచేసి,కేటాయించిన పాఠశాలల్లో విదుల్లో చేరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్సి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నర్సింహులపేట :** ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లబిస్తుందని స్దానిక ఎంఈఓ రామ్మోహన్‌రావు అన్నారు.బుధవారం ఈ మేరకు మండల విద్యా వనరుల కేంద్రంలో ఇటీవల డిఎస్సీలో ఎంపికైన 11మంది నూతన అద్యాపకులకు నియామక పత్రాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో వివిద ఉపాద్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోని సిఎం కప్ టార్చు ర్యాలీ

నెల్లికుదురు,అక్టోబర్ 16,ప్రభాతవార్త



యువత క్రీడల్లో రాణించాలని,యువత చెడు వ్యసనాల బారినపడకుండా క్రీడలవైపు మొగ్గుచూపాలని స్దానిక ఎస్సై చిర్ర రమేష్‌కుమార్ యువతకు పిలుపునిచ్చారు.బుధవారం సిఎం కప్..2024 టార్చు ర్యాలీ జిల్లా కేంద్రం నుండి నెల్లికుదురు మీదుగా వెళ్తున్న క్రమంలో స్దానిక ఎస్సై రమేష్ గ్రామ పొలిమెరల్లో ఘనంగా స్వాగతం ఫలిచి,క్రీడా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాద్యాయులు, యువకులు,వివిద పాఠశాలల,కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డిమందు తాగి యువకుడు మృతి

ఇనుగుర్తి,అక్టోబర్ 16,ప్రభాతవార్త



గడ్డిమందు తాగి మండల కేంద్రానికి చెందిన ఓ యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది.కేసముద్రం ఎస్సై మురళీధర్‌రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..మండల కేంద్రానికి చెందిన కాడబోయిన శ్రీను రెండవ కుమారుడు కాడబోయిన కుమార్ (24) గత కొద్ది రోజులుగా తనకు ద్విచక్ర వాహానం కొనివ్వమని అడుగుతుంటే ద్విచక్ర వాహానం కొనివ్వడం లేదని మనస్దాపానికి గురై ఊరు చివరనున్న స్మశాన వాటిక వద్ద సోమవారం గడ్డిమందు తాగానని తన అన్నకు సమాచారం అందివ్వడంతో కుటుంబ సభ్యులు సంఘటన స్దలానికి చేరుకుని మందుతాగిన అతన్ని చికిత్స నిమిత్తం మహాబాద్‌లోని ఓ ప్రవేట్ అస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందినట్లు మృతుని తండ్రి శ్రీను ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సభ్యత్వ నమోదులో ఆదర్శంగా నిలపాలి

నర్సింహులపేట,అక్టోబర్ 16, ప్రభాతవార్త

బిజేపి పార్టీ సభ్యత్వ నమోదులో డోర్నకల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా నిలుపాలని మాజీ జడ్పిటీసి భూక్య సంగీత అన్నారు.బుధవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ...రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పార్టీ కార్యకర్తలు గ్రామగ్రామాలకు వెళ్ళి పార్టీ ప్రవేశపెడ్తున్న సంక్షేమ పథకాలకు,మోడి చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వాసు,భరత్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి

నర్సింహులపేట,అక్టోబర్ 16, ప్రభాతవార్త



గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా ఎప్పడికప్పుడు సిబ్బంది పర్యవేక్షించాలని ఎంపిడిఓ మాధవి అన్నారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మిషన్‌బగీరథ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్‌మెన్సు శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడుతూ....మిషన్‌బగీరథకు సంబందించి నీటి సరఫరాపై మండలంలోని వివిద గ్రామాలకు చెందిన గ్రామ పంచాతీలనుండి ఇద్దరిచోప్పున అవగాహాణ కలిగించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపివో కిన్నెర యాకయ్య,ఏఈ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టంలో ఉన్నవారిని ఆదుకుంటా : ప్రభుత్వ విఫ్



నర్సింహులపేట,అక్టోబర్ 16, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గంలోని కార్యకర్తల కష్టసుఖాల్లో ఆదుకుంటామని స్దానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విఫ్ డా.రామచంద్రునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని పెద్దనాగారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన రఘు,సోమనర్సయ్య,సుదర్శన్‌బాబు కుటుంబాలను పరమార్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి,వారి కుటుంబాలకు అండంగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు చేరు రామకృష్ణ, బొబ్బ పోమిరెడ్డి,సీతరాం నాయక్,నరేష్ పాల్గొన్నారు.

## యూట్యూబ్ చానల్‌పై కేసు నమోదు చేయాలి

తొర్రూరు,అక్టోబర్ 16, ప్రభాతవార్త



తీన్మార్ మల్లన్న యూట్యూబ్ చానల్‌పై కేసు నమోదు చేయాలని తొర్రూరు మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు కొమ్ము దేవేందర్ డిమాండ్ చేశారు.బుధవారం ఈ మేరకు తొర్రూరు ఎస్సై ఉపేందర్‌కు స్దానిక పోలీస్‌స్టేషన్లో పలువురు మున్నూరు కాపులతో కలిసి పిర్యాదు చేశారు.ఈ సందర్బంగా విలేకరులతో మాట్లాడుతూ...మున్నూరుకాపుల అస్తిత్వం తీన్మార్ మల్లన్న తల్వార్ టివి అనే పేరుతో ఉన్న యూట్యూబ్ చానల్‌లో కొప్పు రాములు తాత వేషంలో ఉండి పరుష పదజాలంతో మున్నూరుకాపుల మనోభావాలు దెబ్బతినేలా వాఖ్యలు చేసిన నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలన్నారు.మున్నురుకాపులు వలస వాదులని, మోసగాల్లని దూషిస్తూ యుట్యూబ్‌లో అప్‌లోడ్ చేసిన వీడియో ద్వార మాట్లాడిన నిర్వాహాకునిపై కఠిన చర్యలు తీసుకొవాలన్నారు. మున్నూరుకాపుల ఐఖ్యమత్యాన్ని చూసి ఓర్వలేక ఈలాంటి చౌకబారు విమర్శలు చేయడం తగదన్నారు.రిజర్వేషన్లు సాధించే క్రమంలో చిల్లర రాజకీయాలు చేసె వారికి ముకుమ్మడిగా మున్నూరుకాపులు బుద్దిచెప్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భాస్కర్,శ్రీకాంత్,జలగం శివ,సునీల్,శేఖర్,గోపి,సంతోష్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## అవిభక్త కవలలు..వీణా,వాణి

### విడిపోని భందానికి 22ఏండ్లు

దంతాలపల్లి,అక్టోబర్ 16, ప్రభాతవార్త



మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామంలో పుట్టిన,ఈ కవలలు పుట్టుకతొనే అవిభక్త కవలలుగా పుట్టి నేటి 22సంవత్సరాలు ఐనందున వారి 22వ సంవత్సర పుట్టిన రోజు వేడుకలను గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మెన్,హైకోర్టు అడ్వకేట్ జెట్టి ఆజాద్ చంద్రశేఖర్ ఆద్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించగా,ఈ కార్యక్రమానికి తహాశీల్దార్ రాజేశ్వర్‌రావు,ఎంపిఓ అప్సర్‌పాష,అర్ఐ నజీముద్దీన్‌ను పాల్గొని అశీస్సులు అందచేశారు.ఈ సందర్భంగా ఆజాద్ చంద్రశేఖర్ మాట్లాడుతూ..వీణావాణి అంగవైకల్యంతో ఉన్నప్పటికి బికాం ఫైనల్ దశకు చేరుకోవడం అనందకరమని,తల్లితండ్రుల ప్రేమానురాగాలకు దూరంగా ఉంటూ,ఎన్నో కష్టాలను భరిస్తూ సిఏ ఉద్యోగం సాధించాలనే వారి పట్టుదలను అభినందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మల్లిఖార్జున్,పిఎస్ ఏఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు జిల్లాలస్థాయి క్రీడాపోటీలను విజయవంతం చేయండి

గార్ల, అక్టోబర్16 ప్రభాతవార్త:



క్రీడాకారుల, కళాకారుల నైపుణ్యాన్ని వెలికితీయాలనే సదుద్దేశ్యంతో శ్రీవేటవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురష్కరించుకొని ఈనెల18వతేది నుండి 20వతేది వరకు నాలుగు జిల్లాలు వరంగల్, మానుకోట, ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల స్థాయి కబడ్డి క్రీడా, డ్యాన్స్‌బేబి డ్యాన్స్ పోటీలు మండల పరిధి మర్రిగూడెం శ్రీవేటవెంకటేశ్వర స్వామి మినిస్టేడియంలో ప్రారంభం కానున్నాయని బంజార యువజన సేవాసంఘం తెలిపారు. యువజనసంఘం కమిటి ఆద్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సంఘం అద్యక్షులు భూక్య రాంసింగ్ మాట్లాడారు. కబడ్డీ క్రీడలతో పాటు, డ్యాన్సుబేబి డాన్సు, నిర్వహించబడు పోటిలలో పాల్గొనదలచినవారు కబడ్డి క్రీడకు 500రూపాయలు ఎంట్రి ఫీజు, డ్యాన్స్‌బేబి డ్యాన్స్‌కు 200రూపాయలు ఎంట్రి ఫీజు చెల్లించి ఈనెల17లోపు తమటీంపేరును నమోదు చేసుకోవాలని కోరారు. కబడ్డిపోటీలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా 20,000, ద్వితీయ బహుమతిగా 15,000, తృతీయ బహుమతిగా 10,000, నాల్గోవ బహుమతిగా 5,000 నగదు బహుమతి, డ్యాన్స్‌బేబి డ్యాన్‌లో గెలుపొందిన వారికి ప్రదమ బహుమతిగా 5000రూ.లు, ద్వితీయ బహుమతిగా 3000రూ.లు, తృతీయబహుమతిగా 2000రూ.లు నగదు అందించబడునని తెలిపారు. కబడ్డీ టీం పేర్లు నమోదు, పూర్తి వివరాలకు, మాళోత్ శాంతికుమార్ 9492064002, భూక్య రమేష్ 9010943242 సెల్‌నెంబర్లను సంప్రదించాలని, క్రీడలకు అత్యధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరి మాళోత్ శాంతికుమార్, కార్యదర్శి బాదావత్ చిన్ననాయక్, కమిటి సభ్యులు బోడ శ్రీకాంత్, బాదావత్ చంటి, గోపి, తాజావత్ తరుణ్, గోపి, తదితరులున్నారు.

## ఎజెన్సీ ప్రాంతాల్లో నిబంధనలు పాటించాలి

*గంగారం, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

ఎజెన్సీ ప్రాంతాల్లో నిబంధనలకు లోబడి మాత్రమే ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని, ఆ కమిటీల్లో ఎస్టీలకు మాత్రమే అవకాశం ఇవ్వాలని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం కోరారు. ఈమేరకు బుధవారం గంగారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులకు మెమోరాండం అందజేసారు. ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజాప్రభుత్వం తమ ఆరు గ్యారంటీలను అమలు చేయడాన్ని తాము స్వాగతిస్తున్నామని అయితే ఎజెన్సీ ప్రాంత చట్టాలకు వ్యతిరేకంగా 33 జిఓ తెచ్చి ఆదివాసీలకు తీరని అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు. పెసా చట్టం, ఎల్టీఆర్ నిబంధనలు పాటించకుండా గత ప్రభుత్వం కూడా ఎజెన్సీ నిబంధనలకు విరుద్దంగా గిరిజనేతరులకు కూడా ప్రభుత్వ పథకాలను ఇవ్వడానికి ప్రయత్నించగా తుడుందెబ్బ కోర్టును ఆశ్రయించిందని, షెడ్యూల్ ప్రాంతాల్లో నిబంధనల ప్రకారమే ప్రభుత్వ



ప్రోత్సాహకాలను అందివ్వాలని న్యాయస్థానం ప్రభుత్వాని ఆదేశించిందన్నారు. కోర్టు ఆదేశాల ప్రకారమే ఇప్పుడు ఇందిరమ్మ లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. ప్రభుత్వం గ్రామసభల ద్వారా ఏర్పాటు చేస్తున్న ఇందిరమ్మ కమిటీల్లో గిరిజన తెగలవారు మాత్రమే ఉండాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో చుంచ శ్రీనివాస్, పెనుక వెంకన్న, ధనసరి సునిల్ పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి

*కేసముద్రం, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

దేశంలోని 14 రాష్ట్రాల్లో బలమైన నిర్మాణం కలిగి ఉన్న కార్మిక సంఘం టియుసిఐలో ఐఎఫ్‌టియును విలీనం చేసే క్రమంలో ఈనెల 20న చేపడుతున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిళ్లకంటి సూర్యంలు కోరారు. ఈమేరకు బుధవారం కేసముద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో, వ్యవసాయ మార్కెట్ వద్ద ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్, కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులపై ఒక పథకం ప్రకారం దాడి చేస్తున్నదని, అందులో భాగంగానే 46 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చడం జరిగిందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. దీని ద్వారా కార్మికలోకానికి రోజురోజుకు ముంచుకొస్తున్న ముప్పును గుర్తించి బలమైన కార్మికవర్గ పోరాటాలకు



కార్యాచరణ రూపొందించడం జరుగుతున్నదని అందుకొరకు ఐఎఫ్‌టియును టియుసిఐలో విలీనం చేస్తున్నామని అన్నారు. ఈనెల 20న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికులు పెద్దెత్తున ఈ సదస్సుకు తరలిరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పివైఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల రంగయ్య, నాయకులు జంపాల రాంప్రసాద్, ఎఐపికెఎంఎస్ నాయకులు పెరుమాళ్ల జానకి రాములుతో పాటు నవీన్, రమేష్, రామస్వామి, వెంకటేష్, మల్లయ్య, మంగమ్మ, సురేష్ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ప్రాజెక్టు పోటీలకు పెనుగొండ పాఠశాల

*కేసముద్రం, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

ఎస్‌సిఇఆర్‌టి ఆధ్వర్యంలో విద్యాబోధనలో వినూత్న ఆవిష్కరణలు అనే పేరుతో నిర్వహిస్తున్న జాతీయస్థాయి ప్రాజెక్టు పోటీలకు మండలంలోని పెనుగొండ జెడ్పీహైస్కూల్ ఎంపికైనట్లు హెచ్‌ఎం కె యాదగిరి తెలిపారు. పాఠశాలకు చెందిన భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు డాక్టర్ వి గురునాధరావు రూపొందించిన ప్రాజెక్టు ఈ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఆయనే ఈ ప్రాజెక్టు సమన్వయకర్తగా వ్యవహరించనున్నారన్నారు. పాఠశాల విద్యలో విద్యా సంస్థలు, ఉపాధ్యాయులు అవలంభించే వినూత్న పద్ధతులు ప్రయోగాలను ప్రోత్సహించడం కోసం జాతీయ విద్యా పరిశోధన శిక్షణా మండలి ఈ పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈసారి ఈ పోటీలకు పాఠశాల నుండి 'హ్యాండ్స్-ఆన్ ఫిజిక్, ప్రయోగాత్మక స్టెమ్ విద్య ద్వారా విద్యార్థుల అభ్యసనాన్ని శక్తివంతం చేయడం' అనే ప్రాజక్టు ప్రాతిపదికన ఎంపికైందన్నారు. ఇందు కొరకు జాతీయస్థాయిలో రెండు దశల మూల్యాంకనంలో నెగ్గాల్సి వచ్చిందన్నారు. వచ్చే మార్చిలో ఈ ప్రాజెక్టు ప్రదర్శన ఉంటుందన్నారు. తమ పాఠశాల ఎంపిక పట్ల డిఇఓ రాజేశ్వర్ అభినందనలు తెలియజేసినట్లు తెలిపారు.

## డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో సీఎంకప్ 2024 టార్చ్ రిలే ర్యాలీ

**-ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య**

**-సీపీ అంబర్ కిషోర్‌ఝా**

**-పల్లె నుండి ప్రపంచ స్థాయి విజేత వరకు అనే మోటోతో మొదలైన టార్చ్ రిలే ర్యాలీ**

*ప్రభాతవార్త- సుబేదారి:*




బుదవారం రోజు ఉదయం డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో సీఎంకప్ నిర్వహణలో భాగంగా పల్లె నుండి ప్రపంచ స్థాయి విజేత వరకు అనే మోటోతో నిర్వహించే ఈ క్రీడా పోటీలకు హనుమకొండలోని వేయి స్థంబాల ఆలయం ప్రాంగణం నుండి వరంగల్ జిల్లా కలెక్టర్ అందించిన టార్చ్‌ను హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య సీపీ అంబర్‌కిషోర్‌ఝా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫీసర్ అశోక్‌కుమార్ నాయక్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాజీ గ్రంథాలయ చైర్మన్ అజీజ్‌ఖాన్ ఈ టార్చ్‌ను అందుకొని వేయి స్తంబాల ఆలయం నుంచి సాగిన ఈ ర్యాలీ



హనుమకొండ చౌరస్తా పబ్లిక్ గార్డెన్ పోలీస్ హెడ్ క్వాటర్స్ మీదుగా అంబేద్కర్ జంక్షన్ నక్కలగుట్ట నుండి ఆదాల జంక్షన్ డిఐజి బంగ్లా కలెక్టర్ ఆఫీసర్ వరకు సాగిన ఈ రిలే ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలో కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు క్రీడాకారులు, క్రీడాభిమానులు పీఈటీలు క్రీడా సంఘాల యొక్క ప్రతినిధులు హన్మకొండలోని వివిధ కళాశాల పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ రిలీ ర్యాలీని విజయవంతం చేశారు. ఈ ర్యాలీ ముగింపు కార్యక్రమాన్ని హనుమకొండ కలెక్టరేట్‌లోని అడీషనల్ కలెక్టర్ ఒలంపిక్ అసోసియేషన్ బాధ్యులు వరద రాజేశ్వరావు పాల్గొని హనుమకొండ జిల్లాలోని క్రీడాకారులు తమ యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించి సీఎంలో పాల్గొని హనుమకొండ జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఈ యొక్క క్రీడలను ఉపయోగించుకొని గ్రామం నుండి ప్రపంచ స్థాయి విజేత వరకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫీసర్ అశోక్‌కుమార్‌నాయక్, మాట్లాడుతూ సీఎంకప్ 2024 టార్చ్ రిలే ర్యాలీలో పాల్గొని విజయవంతం చేసిన క్రీడాకారులకు క్రీడాభిమానులకు విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు.




## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

*గూడూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి శివారు ఇప్పలతండాకు చెందిన ధారావత్ సోమ్లా ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను గ్రామ కాంగ్రెస్‌నాయకులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా క్వింటా బియ్యం కుటుంబ సభ్యులకు సాయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో బుడిగె సతీష్‌గౌడ్, మేర్గు మధు, జున్నూరు వెంకన్న, సారయ్య, రాంచంద్రు, ఉపేందర్, హరికృష్ణ, సురేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతి కార్మికుడి కుటుంబానికి సాయం

*గూడూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త*



మండలంలోని బొల్లెపెల్లి గ్రామపంచాయతిలో కార్మికుడిగా (ఎంపిడబ్ల్యు) పనిచేస్తున్న పడిగె భద్రయ్య మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా పంచాయతి కార్మికుల సంఘం గూడూరు మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. పంచాయతి కార్మికుడికి పంచాయతి కార్మికుడే భరోసా అనే నినాదంతో మండలంలోని పంచాయతి కార్మికుల నుండి ఉడతా భక్తిగా సేకరించిన విరాళాల మొత్తం రూ.5వేలు భద్రయ్య కుటుంబ సభ్యులకు అందజేసారు. పంచాయతి కార్మికుడిగా తన సేవలందిస్తూ మృతి చెందిన భద్రయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఎండి మొయినొద్దీన్‌తో పాటు ఎ సత్యనారాయణ, రామాచారి, ఆర్ లక్ష్మయ్య, ఇ బాలకృష్ణ, గౌని రాజు, ఇ ఉదయ్‌కిరణ్ పాల్గొన్నారు.

## పంటలనుపరిశీలించినవ్యవసాయాధికారులు

*గూడూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త*



మండలంలోని వెంగంపేట శివారు కేశవపట్నం, కోబల్‌తండా గ్రామాలలోని ప్రత్తి, వరి, మిర్చి పంటలను మహబూబాబాద్ ఎడిఎ శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పంటలు సాగు చేస్తున్న రైతులకు పలు సూచనలు చేసారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మిర్చికి పై ముడత, కింది ముడత, నల్లి సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వీటి నివారణకు జిగురు పూసిన పసుపురంగు అట్టలను ఎకరాకు 30 చొప్పున అమర్చుకోవాలని తెలిపారు. ముడత నివారణకు ఫిప్రోనిల్ లీటరు నీటికి 2 మి.లీ. కలిపి పిచికారి చేయాలని సూచించారు. కాంప్లెక్స్ ఎరువులను ఈ సమయంలో మోతాదుకు మించి వాడవద్దని తెలిపారు. క్షేత్ర సందర్శనలో ఎడిఎతో పాటు మండల వ్యవసాయాధికారి అబ్దుల్‌మాలిక్, ఎఇఓ అలేఖ్య పాల్గొన్నారు.

## అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే

*కేసముద్రం, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

మహబూబాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి తనదైన మార్కులో ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ కృషి చేస్తున్నారని మండలంలోని ధన్నసరి గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొండ సురేష్ అన్నారు. ఆ గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే మురళీనాయక్, డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డిలు పర్యటించగా వారిని కొండ సురేష్ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రజా సమస్యల పరిష్కారం దిశగా తన వంతు సాయమందిస్తున్న ఎమ్మెల్యే నిత్యం ప్రజల కొరకు పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడల్లో నైపుణ్యత సాధించాలి

## సీఎం కప్ టార్చ్‌ర్యాలీ ప్రారంభం... జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



**మహబూబాబాద్, అక్టోబర్16, ప్రభాతవార్త:** విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యత సాధించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం సిఎం కప్ టార్చ్‌ర్యాలీని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీన క్రీడలకు పెద్దపీట వేయాలని, పల్లెల నుండి ప్రపంచ చాంపియన్లను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సిఎం కప్ 2024టార్చ్ ర్యాలీ జిల్లా కేంద్రానికి చేరుకుందన్నారు. ఇప్పటి వరకు అనేక జిల్లాల్లో ఈ ర్యాలీ నిర్వహించారన్నారు. గ్రామీణ క్రీడాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ యువత క్రీడల్లో వారి యొక్క సత్తాను చాటాలని అందుకు ముఖ్యమంత్రి కప్ మంచి అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్స వ్‌టోప్పో, డేవిడ్, ఏఎస్పి చెన్నయ్య, సిఎం కప్ నోడల్ ఆఫీసర్ ఇన్‌స్పెక్టర్ కన్నం మధు, జిల్లా స్పోర్ట్స్ అధికారి బాలగాని అనిల్, సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, గోకుల్, రతన్‌కుమార్‌బోస్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అజయ్, జిల్లా అధికారులు కలెక్టరెట్‌లోని అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ



**ములుగు జిల్లా, ప్రభాతవార్త :**
అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయశాఖ మాత్యులు కొండా సురేఖ బుధవారం కుటుంబ సమేతంగా ములుగు జిల్లాలో కొలువైన వనదేవతలు సమ్మక్క సారక్కలను దర్శించుకున్నారు. మంత్రి కొండా సురేఖ - కొండా మురళీధర్‌రావు దంపతులతో పాటు వారి కూతురు సుస్మిత పటేల్, అల్లుడు అభిలాష్, మనుమడు శ్రీయాన్స్, మురళీకృష్ణతో కలిసి అమ్మవార్లను దర్శించుచున్నారు. అనంతరం అమ్మవార్లకు నిలువెత్తు బంగారం సమర్పించారు. తమ మనుమడి తలనీలాలు సమర్పించిన అనంతరం సమ్మక్క సారక్కల గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క పూజారులు మంత్రికి సాంప్రదాయం ప్రకారం అమ్మవార్ల చీర, పసుపు కుంకుమలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాళణ కుంభమేళ మహా మేడారం సమ్మక్క సారక్క జాతరను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించే దాకా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టు వదలదని మంత్రి సురేఖ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన మేడారం సమ్మక్క సారక్క జాతరను దిగ్విజయంగా చేపట్టిందని గుర్తు చేశారు. దేవాదాయశాఖ తరుపున మంత్రిగా తాను, గిరిజన బిడ్డ, మంత్రి సీతక్క సమ్మక్క సారక్క జాతర ప్రాంత అభివృద్ధి కోసం, సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తున్నామని మంత్రి సురేఖ తెలిపారు. తమ కులదైవమైన సమ్మక్క సారక్కలను ప్రతియేడు దర్శించుకోవడం అనవాయితీగా కొనసాగుతున్నదని మంత్రి అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి బాటలో పయనించాలని, రాష్ట్ర ఆర్థిక కష్టాలు గట్టెక్కాలని మంత్రి సురేఖ ప్రార్థించారు. రాష్ట్ర ప్రధాత అయిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఆశయ సాధనకు వనదేవతలు శక్తి సామర్థ్యాలను ప్రసాదించాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు.

# నూతన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**వరంగల్ బ్యూరో : ప్రభాతవార్త:**
అమలులోకి వచ్చిన నూతన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో రెవెన్యూ, పోలీస్, విద్య, విద్యుత్, రవాణా, ఎక్సైజ్, పౌర సరఫరాలు, మైనింగ్, యాంటీ నార్కొటిక్స్, వైద్య ఆరోగ్య, తదితర శాఖల ఉన్నతాధికారులతో భారతీయ నూతన న్యాయ చట్టాలు, ఎన్‌ఫోర్స్‌మెంట్, రోడ్డు భద్రతా అంశాలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ అవుతున్న రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. సమస్యలపై దృష్టి సారించేందుకు మండల, జిల్లా స్థాయిలో అధికారులు సమన్వయ సమావేశాలను నిర్వహించాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నూతనంగా న్యాయ చట్టాలు అమలులోకి వచ్చాయని అన్నారు. ఐపిసి స్థానంలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినయం చట్టాలు అమలవుతున్నాయని అన్నారు. ఐపీసీ స్థానంలో భారతీయ న్యాయ సంహిత, సీఆర్పిసి స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, ఐఈఏ స్థానంలో భారతీయ సాక్ష్య అధినయం చట్టాలు అమలులోకి వచ్చాయన్నారు. ప్రస్తుతం సాంకేతికత ఎంతో పెరిగిందన్నారు. పెరిగిన సాంకేతికతతో నేరాలు కూడా పెరుగుతున్నాయి అన్నారు. అదేవిధంగా నూతన చట్టాలలో మహిళలు, చిన్నారుల రక్షణకు, భద్రతకు అనేక అంశాలు పొందుపరిచి ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్వో వై.వి. గణేష్, డీసీపీ సలీమా, డీఈఓ వాసంతి, డిఎంహెచ్వో డాక్టర్ లలిత దేవి, హనుమకొండ పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కె. నారాయణ, ఏసీపీలు ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సూర్యుడు ఉదయించక ముందే పల్లెలకు మద్యం



**ప్రత్యేక వాహనాల్లో సరఫరా**

**వైన్ షాపుల్లో దొరకని మద్యం బెల్టుషాపుల్లో దొరుకుతుంది**

**క్వార్టర్‌కు 40, ఫుల్‌బాటిల్‌కు రూ.120అదనం**

**బయ్యారం మండలంలో బెల్టుషాపులదే హవా**

**సంబందిత అధికారుల కనుసన్నల్లోనే దందా**

**బయ్యారం,అక్టోబర్16,ప్రభాతవార్త:** బయ్యారం మండలంలోని గ్రామాలకు సూర్యకిరణాలు రాకముందే పల్లెలకు మద్యం సరఫరా అవుతుంది. గ్రామాల్లో నీరు దొరకకున్నా మద్యం మాత్రం ఏరులై పారుతుంది. మండలంలోని దాదాపుగా 100పైగా బెల్టుషాపులు రాత్రిపగళ్లు అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. మండలకేంద్రంలో ఒ వైపు వైన్‌షాపులు సిండికెట్ అయి బెల్టుషాపులకు జోరుగా మద్యాన్ని విక్రయిస్తున్నారు. సదరు వైన్‌షాప్ యాజమాన్యాలు బెల్టుషాపులకు ఎం.ఆర్.పి ధర కంటే ఒక్కో క్వార్టర్‌కు రూ.20, ఫుల్‌బాటిల్‌కు రూ.40అధనంగా తీసుకుంటున్నారు. ఇదంతా సంబందిత శాఖ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**బెల్టుషాపుల జోరు...**

మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో దాదాపుగా 100బెల్టుషాపుల వరకు ఉన్నాయని మద్యం ప్రియులను ఆసరగా చేసుకొని బెల్టుషాపుల నిర్వహకులు ఒక్కో క్వార్టర్‌కు అధనంగా రూ.40, ఫుల్ బాటిల్‌కు రూ.120వసూలు చేస్తూ సామాన్యుల జెబుకు చిల్లులు పడేలా చేస్తున్నారు. బెల్టుషాపుల్లో ఏ అర్ధరాత్రి తలుపు తట్టినా మద్యం దొరుకుగుతుందని రాత్రి సమయంలో మరో 20రూపాయలు అధనంగా వసూలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

**సూర్యకిరణాలకు ముందే పల్లెలకు మద్యం..**

గ్రామాల్లో కోడి కూయకముందే పల్లెల్లో మద్యం వాహనాలు దర్శనమిస్తున్నాయి. గ్రామాల్లో పాలమ్మినట్లు మద్యం బాటిళ్లు అమ్ముతున్నారు. టీ త్రాగే వేళల్లో మద్యంతో గొంతు తడుపుతుంది. మందుబాబుల కుటుంబాల్లో ఆడపడుచుల ఆవేదన వర్ణణాతీతం. బెల్టుషాపుల నిర్వహణను అరికట్టాల్సిన అధికారులు అవేవి పట్టించుకోకుండా మాముళ్ల మత్తులో మునిగితెలుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

**కిరాణా షాపులు, చికెన్ సెంటర్లే అడ్డా..**

మద్యం అమ్మకాలకు గ్రామాల్లోని కిరాణ షాపులు, చికెన్ సెంటర్లు, పాన్‌షాపులే అడ్డాగా మారుతున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా బహిరంగంగానే విక్రయాలు సాగుతున్నాయి. నిత్యం బెల్టుషాపుల్లో మద్యం పుష్కలంగా లభిస్తుంటే వాటిపై కన్నెత్తి చూసే అధికారులు లేకుండా పోయారని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. గ్రామాల్లో బెల్టుషాపులు అధికంగా ఉండడం వలన యువత చెడుమార్గంవైపు మొగ్గుచూపుతున్నారని వారి నిండు జీవితం మద్యలోనే ముగుస్తుంది.

**-పట్టించుకొని అధికారులు..**

బయ్యారం మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బెల్టుషాపుల యదెచ్ఛగా నడుస్తున్నా అధికారులు తమకెమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఏ ఒక్క రోజు కూడా బెల్టుషాపుల్లో తనిఖీలు చేసి చర్యలు తీసుకున్న సంఘటనలు ఒక్కటి కూడా లేదని ఆయా గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. మరోవైపు వైన్‌షాపులకు బెల్టుషాపులే ఆదాయ వనరులుగా మారడంతో వారు సామాన్య ప్రజలకు బదులుగా బెల్టుషాపు యజమానులను ప్రోత్స హిస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు చొరవ తీసుకొని మండలకేంద్రం, పల్లెల్లో బెల్టుషాపులను తరిమికొడుతారో వారి ఆమ్యామ్యాలకు కక్కుర్తిపడి వదిలేస్తారో వేచి చూడాల్సిందే.

విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
వరంగల్ : వరంగల్ క్రైమ్, వరంగల్ విద్యా, వైద్యం,
ఖిలా వరంగల్, మామునూరు, వర్ధన్నపేట, గీసుగొండ.
హన్మకొండ : హన్మకొండ టౌన్,ఖాజీపేట, దామెర,
ధర్మసాగర్, వేలేరు, ఆత్మకూరు.
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364